పెన్ పవర్
ప్రకాశం




# ప్రైవేట్ సేవలో తరిస్తున్న ఓ ఎం సీ మంచినీటి ట్యాంకర్లు

## - చోద్యం చూస్తున్న అధికారులు




**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు,పెన్ పవర్ ఫిబ్రవరి 22**

అక్రమ నీటి వ్యాపారం అరికట్టడంలో ఒంగోలు నగరపాలక సంస్థ అధికారులు పూర్తిగా విఫలమవుతున్నారు. నగర శివారు ప్రాంతాలకు ప్రజల తాగునీటిని అందించే నీరు బహుళ అంతస్తుల ప్రైవేటు కాంప్లెక్స్ లకు తరలిపోతున్నా ఓఎంసి అధికారులు చోద్యం చూస్తున్నారనడంలో ఎలాంటి సందేహం లేదు. శనివారం ఒంగోలు నగర పరిధిలోని గుంటూరు రోడ్డులోని మల్టీ ప్లెక్స్ పక్కన బహుళ అంతస్తుల ప్రైవేటు వాణిజ్య కాంప్లెక్స్ లో ఒంగోలు నగరపాలక సంస్థకు చెందిన ఉచిత మంచినీటి ట్యాంకర్ నీరు సరఫరా చేస్తున్నారు. కొందరు యజమానులు డ్రైవర్ల ద్వారా ట్యాంకర్లను ప్రైవేటుగా అమ్మకానికి ప్రోత్సహిస్తున్నట్లు కూడా తెలుస్తుంది. బహుళ అంతస్తుల కాంప్లెక్స్ లో నీటి సరఫరా చేస్తున్న వాహనం నగరపాలక సంస్థ కార్పొరేటర్ కు చెందినదని ప్రజలు గుసగుసలాడుతున్నారు. ఒకపక్క వేసవి కాలంలో త్రాగునీటి కొరత లేకుండ చేయడానికి స్థానిక ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ కృషి చేస్తుంటే అవినీతిని అలవాటు చేసుకున్న కొద్దిమంది సిబ్బంది తీరుతో ప్రజలకు నీటి ఇబ్బందులు తప్పేటట్టు లేదు. రెస్టారెంట్లు, హోటల్లు, వ్యాపార సంస్థలకు నీటిని సరఫరా చేస్తూ నీటి దందాకు పాల్పడుతుంటే అధికార యంత్రాంగం మాత్రం చోద్యం చూస్తూ ఉంది. ఇటీవల ప్రజలకు అందించే తాగునీటి విషయంలో టెండర్లు రద్దు కావడంతో మూడు రోజులపాటు నగర శివారు ప్రజలకు నీరు అందలేదు. అధికారులు ప్రజాప్రతినిధుల ఆదేశాలతో ఆగమేఘాలమీద టెండర్లు పిలిచి ప్రజలకు నీటి సరఫరా చేశారు. అక్రమ వ్యాపారానికి అడ్డుకట్టలు వేస్తే ట్యాంకర్ల సరఫరా 45 నుంచి 50 రోజులకు పెరిగి త్రాగునీరు సమృద్ధిగా అందించడమే కాక నగరపాల సంస్థకు నిధులు కూడా ఆదా అయ్యే అవకాశాలు ఉన్నాయి. అధికార యంత్రం అక్రమ నీటి వ్యాపారం నిఘా పెట్టి అరికడితే ఈ వేసవిలో ప్రజల దాహార్తిని నుంచి బయటపడేందుకు ఎక్కువగా అవకాశాలు ఉన్నాయి. ఆ దిశగా అడుగులు వేయాలని ప్రజలు కోరుతున్నారు. ఇటీవల కిమ్స్ ఆస్పత్రి ప్రాంతంలో ఒక ప్రైవేటు వ్యాపార సంస్థకు అక్రమంగా నీటి సరఫరా చేస్తుంటే ఆ ట్యాంకర్ ను టెండర్ రద్దు చేసిన సంగతి తెలిసిందే. అయినా తీరు మారక ప్రైవేట్ కాంప్లెక్స్ లకు నీరు సరఫరా చేస్తూ పెన్ పవర్ కెమెరాకు దొరికారు.

# దొంగ స్వామీజీలతో జాగ్రత్త

## పుల్లల చెరువు మండలంలో దొంగ స్వామీజీలు కలకలం
## దోషాలకు పూజలు చేస్తాం అని మోసం
## అనుమానం రావడంతో గ్రామస్తులు పోలీసులకు పిర్యాదు.







**పుల్లల చెరువు పెన్ పవర్ ఫిబ్రవరి 22**

పుల్లల చెరువు మండలంలో దొంగ స్వామీజీలు మోసాలు బయటపడ్డాయి. పుల్లల చెరువు మండలం సిద్దెనపాలెం గ్రామంలో దొంగస్వామీజీలు పూజలు చేస్తామని స్థానికుల్ని నమ్మించారు. భారీగా డబ్బు వసూలు చేశారు. దైవశక్తులు ఉన్న దేవుడి ప్రతిమలంటూ బాగా నమ్మించారు.. భారీ మొత్తంలో డబ్బులు డిమాండ్ చేశారు. కొన్ని ఇళ్లకు వెళ్లి గ్రహ శాంతులు చేయాలని, దోషాలు ఉన్నాయని భయపెట్టడటంతో,సిద్దెనపాలెం గ్రామ ప్రజలు 65వేల వరకు ఈ స్వామీజీలకు ఇచ్చారు.వారి ప్రవర్తన పై అనుమానం రావవడంతో మోసపోయామని తెలుసుకొని గ్రామస్తులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.బాధితుల సమాచారంతో ఘటనా స్థలానికి చేరుకున్న ఎస్పై సంపత్ కుమార్ దొంగ స్వామీజీలను సీ సీ కెమెరాల సహాయంతో గుంటూరు సమీపంలో దొంగ స్వామీజీలను అదుపులోకి తీసుకొని బాధితులకు వారీ నగదు అప్పజెప్పారు.ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పుల్లల చెరువు ఎస్పై తెలిపారు.దొంగ స్వామీజీలను పట్టుకొని తమ నగదు అప్పగించినందుకు ఎస్పై సంపత్ కుమార్ కి ధన్యవాదములు తెలియజేసారు.ఈ సందర్భంగా ఎస్పై సంపత్ కుమార్ మాట్లాడుతూ పూజల పేరుతో వచ్చేవారిని నమ్మొద్దని.. ఇలాంటి గ్యాంగుల విషయంలో జాగ్రత్తగా ఉండాలని ఎస్పై సంపత్ కుమార్ అన్నారు.తనను స్వామిజీగా చెప్పుకొని గ్రామాల్లో తిరిగి, జాతకాలు చెప్పడం, శాంతి పూజల పేరుతో మాయమాటలు చెప్పి గ్రామస్తుల నుంచి డబ్బులు కాజేస్తారని ఆయన అన్నారు.స్వామీజీ వేషదారుల మాయ మాట్లను నమ్మి మోసపోవద్దని అనుమానం వస్తే పోలీసులకు సమాచారం వివ్వాలని ఆయన సూచించారు.ఎవరైనా అనుమానంగా కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. గుర్తు తెలియని వ్యక్తుల విషయంలో అప్రమత్తంగా ఉండాలనీ ఆయన అన్నారు.

# కేంద్ర బడ్జెట్ పై మండిపడ్డ వామపక్షాలు

**కందుకూరు పెన్ పవర్ ఫిబ్రవరి 22:**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ పై వామపక్షాలు మండిపడ్డాయి. స్థానిక పోస్ట్ ఆఫీస్ సెంటర్లో వామపక్షాలు సిపిఐ,సిపిఎం, సిపిఎంఎల్ డెమోక్రసీ ల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ మన పక్క రాష్ట్రమైన తమిళనాడుకు చెందిన వారని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కోడలని అయినా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఇచ్చే బడ్జెట్లో దారుణంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలను మోసం చేయడం ఎంతవరకు న్యాయమని వారు విమర్శించారు. పెరుగుతున్న ధరల ప్రకారం ఆదాయం తక్కువ ఇస్తూ పలు రకాల పనులతో జనాలను రాష్ట్ర ప్రభుత్వాలు పట్టిపీడిస్తున్నాయని వారు మండిపడ్డారు. వ్యవసాయ ఉత్పత్తులకు కనీసం మధ్యతరగ చట్టబద్ధమైన హామీ కల్పించి వ్యవసాయ మార్కెట్ జాతీయ విధానము ఉపసంహరించుకోవాలని, మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి కేటాయింపుల 50% పెంచాలని, పట్టణ ఉపాధి హామీ చట్టాన్ని కూడా ప్రవేశపెట్టాలని, వృద్ధాప్యంలో ఇతర సామాజిక భద్రత ప్రయోజనాల కోసం కేంద్రం కేటాయింపులు పెంచాలని వారు తదితర అంశాలపై డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పి.మాలకొండయ్య, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బి. సురేష్ బాబు, సిపిఎం నాయకులు ఎస్ఎ గౌస్, ఏఐటియుసి నియోజకవర్గ అధ్యక్ష, కార్యదర్శులు కే.మురళి, వై.ఆనందమోహన్, సి ఐ టి యు నాయకురాలు సల్మా, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్కే హుస్సేన్, సిపిఐ నాయకులు బొల్లోజుల బాల బ్రహ్మాచారి, నీలిశెట్టి నరసయ్య, కోటేశ్వరరావు, ద్రోణాదుల ఆదినారాయణ, ఉప్పుటూరి మాధవరావు, సిపిఎం నాయకులు మున్ని, రాయుడు, సిపిఎంఎల్ డెమోక్రసీ నాయకులు మోహన్ తదితర నాయకులు పాల్గొన్నారు.




# భూ అక్రమాల గుట్టు తేల్చండి

**అధికారులకు రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సిసోడియా ఆదేశం**









**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు,పెన్ పవర్ ఫిబ్రవరి 22**

ఒంగోలు, పరిసర ప్రాంతాలలో నకిలీ డాక్యుమెంట్లు, స్టాంపులు, ఫోర్జరీ సంతకాలతో రెండేళ్ళ క్రితం వెలుగుచూసిన భూ అక్రమాలపై రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్.పీ.సిసోడియా అరా తీశారు. జిల్లా కలెక్టరు ఏ. తమీమ్ అన్సారియా, జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్, జాయింట్ కలెక్టరు ఆర్.గోపాలకృష్ణ తో ప్రకాశం భవనంలో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ అక్రమాలపై ఇప్పటికే ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) ఏర్పడినందున ఎన్ని కేసులు నమోదు అయ్యాయి, వాటి దర్యాప్తు పురోగతి, చార్జి షీటు దాఖలు, తదితర అంశాలపై ఆయన ఆరా తీశారు. ఈ కేసులకు సంబంధించిన స్థలాలు, వ్యవసాయ భూములపై రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్స్, ఇతర పత్రాలను పరిశీలించి వాటికి సంబంధిచిన వాస్తవ యజమానులను, డాక్యుమెంట్లను గుర్తించాలన్నారు. స్థలాలకు ఫేక్ డాక్యుమెంట్స్ ఎవరు సృష్టించారో ఆధారాలను సేకరించాలని ఆదేశించారు. ఇందుకోసం రెవిన్యూ, పోలీసు, మునిసిపల్, పంచాయతి రాజ్ శాఖలు సమన్వయంతో పనిచేయాలని సిసోడియా చెప్పారు. సిట్ పరిధిలోకి రాని కేసులను తొలగించాలని, మిగతా కేసులలో విచారణ వేగవంతం చేయాలని దిశా నిర్దేశం చేశారు. దీనిపై కలెక్టరు మాట్లాడుతూ15 రోజులలోగా సంబంధిత అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహిస్తానని తెలిపారు.



ఈ సమావేశంలో రిజిస్ట్రేషన్ శాఖ డిఐజి పుష్పలత, జిల్లా రిజిస్ట్రార్ ఏ. బాలంజనేయులు, ఆర్.డి.ఓ లక్ష్మీ ప్రసన్న, ఒంగోలు డీఎస్పీ రాయపాటి శ్రీనివాసరావు, మునిసిపల్ కమిషనర్ డాక్టర్ కోడూరు. వెంకటేశ్వర రావు, పలువురు సిఐలు, తహశీల్దార్ వాసు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఆది వారం కూడా కరెంట్ బిల్లులు చెల్లించవచ్చు

– విద్యుత్ శాఖ ఎస్ ఈ కె వెంకటేశ్వర్లు



**కార్పొరేషన్ ఒంగోలు, పెన్ పవర్ ఫిబ్రవరి 19**

విద్యుత్ వినియోగదారుల కోసం సెలవు రోజున కూడా విద్యుత్ బిల్లులు చెల్లించడానికి వీలుగా జిల్లాలోని అన్ని విద్యుత్ బిల్లు కట్టించుకునే కౌంటర్లు ఓపెన్ గా వుంటాయని ప్రకాశం జిల్లా విద్యుత్ శాఖ సూపెరింటెండింగ్ ఇంజనీర్ కట్టా వెంకటేశ్వర్లు తెలిపారు. విద్యుత్ వినియోగదారులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని కోరారు. అలాగే విద్యుత్ బిల్లులు ఫోన్ పే, డిపార్ట్మెంట్ ఆప్ ద్వారా కూడా విద్యుత్ బిల్లులు చెల్లించవచ్చని తెలిపారు.

## నారాయణస్వామి దేవస్థానంలో పూజలు చేసిన కదిరి పార్థసారథి



**సి యస్ పురం, పెన్ పవర్, ఫిబ్రవరి 22**

సి యస్ పురం మండలంలోని మిట్టపాలెం గ్రామం లో వెలిచిన పుణ్య క్షేత్రం శ్రీ నారాయణస్వామి దేవస్థానంలో శనివారం కదిరి బాబురావు విద్యాసంస్థలు సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ కదిరి పార్థ సారథి ప్రత్యేక పూజలు చేశారు ఈ సందర్భంగా కదిరి పార్థసారథి కి దేవస్థానం అర్చకులు అధికారులు శాలువాతో సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు ఈ కార్యక్రమంలో కోవిలంపాడు సర్పంచ్ షేక్ ఖాదర్ బీ బుజ్జి, కోవిలంపాడు ఉప సర్పంచ్ తీకెనం బాబురావు, మాజీ ఎంపిటిసి ఎం కాశిరెడ్డి, సంగిశెట్టి పేరయ్య, నున్నా నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ఏలూరి సారథ్యంలో ఉచిత కళ్ళజోళ్ళ పంపిణీ







**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు,పెన్ పవర్ ఫిబ్రవరి 22**

ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు సారథ్యంలో శనివారం ఎమ్మెల్యే ఏలూరి క్యాంపు కార్యాలయంలో వృద్ధులకు ఉచిత కళ్ళజోళ్ళు, మందులను పంపిణీ చేశారు. ఇటీవల ఎమ్మెల్యే ఏలూరి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని నోవా అగ్రి గ్రూప్స్, ఏలూరి చారిటబుల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో శంకర్ కంటి ఆసుపత్రి సౌజన్యంతో ఉచిత మెగా కంటి వైద్య శిబిరం నిర్వహించారు. క్యాంపులో 150 మందికి శస్త్ర చికిత్సలు చేశారు. నెలరోజుల తర్వాత వారికి క్యాంపు కార్యాలయంలో వైద్య పరీక్షలు నిర్వహించి ఉచిత కళ్ళజోళ్ళు, మందులను అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ చింతన్, ఏలూరి క్యాంప్ కార్యాలయ ప్రతినిధులు పాల్గొన్నారు.

## పి. ఫోర్ సర్వేను సమర్థవంతంగా

# వేగవంతంగా పూర్తి చేయాలి

**తాటిచెర్ల ,దద్దవాడ ,నల్లగుంట్ల గ్రామ సచివాలయాలను సందర్శించి తనిఖీ చేసిన ఎంపీడీవో సయ్యద్ మస్తాన్ వలి.**

**పి. ఫోర్ సర్వేపై ,విధుల నిర్వహణపై సిబ్బందికి సూచనలు సలహాలు ఇచ్చిన ఎంపీడీవో.**







**కొమరోలు పెన్ పవర్ ఫిబ్రవరి 22**

రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన పి ఫోర్ సర్వేను వేగవంతంగా సమర్థవంతంగా పూర్తి చేయాలని కొమరోలు ఎంపీడీవో సయ్యద్ మస్తాన్ వలి గ్రామ సచివాలయాల సిబ్బందికి సూచనలు సలహాలు ఇచ్చారు. శనివారం ఆయన కొమరోలు మండలంలోని తాటిచెర్ల, నల్లగుంట్ల ,దద్దవాడ గ్రామ సచివాలయాలను ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు .ఆ సందర్భంగా కార్యాలయంలోని రికార్డులను తనిఖీ చేశారు. అనంతరం సిబ్బందితో సమావేశాలు ఏర్పాటు చేసి వారికి తగు సూచనలు సలహాలు ఇచ్చారు రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన పబ్లిక్ ప్రైవేట్ పీపుల్ పార్ట్నర్షిప్ (పి, ఫోర్ )అనే సర్వేను గ్రామ సచివాలయాల సిబ్బంది ఇంటింటికి తిరిగి సమర్థవంతంగా త్వరత గతిన పూర్తి చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, జిల్లా కలెక్టర్ తమీం అన్సరియా ఆదేశించి ఉన్నారని ఆయన చెప్పారు. సర్వేలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా ఖచ్చితమైన సమాచారం సేకరించాలని, సమాచారం సేకరణ సందర్భంగా ఎలాంటి సందేహాలు వ్యక్తమైన వెంటనే తనను సంప్రదించాలని ఆయన కోరారు. గ్రామ సచివాలయాల సిబ్బంది సమయపాలన పాటిస్తూ విధులు సక్రమంగా నిర్వహించాలని, సచివాలయాలకు వివిధ అవసరాల కోసం వస్తున్న ప్రజలతో సఖ్యతగా వ్యవహరిస్తూ వారికి సేవలు అందించాలని ఆయన కోరారు. విధుల పట్ల నిర్లక్ష్యం ప్రదర్శించే ఉద్యోగులపై కఠిన చర్యలు తీసుకోవలసి వస్తుందని ఆయన హెచ్చరించారు .ప్రజల నుంచి ఎలాంటి ఫిర్యాదులు అందకుండా వారికి మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా విధులు నిర్వహించాలని ఆయన సూచనలు సలహాలు ఇచ్చారు. అనంతరం ఎంపీడీవో పి ఫోర్ సర్వే లో పాల్గొన్నారు. ఆ కార్యక్రమంలో ఆయా గ్రామ సచివాలయాల కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కష్టాల కడలిలో ఉన్న చిన్ననాటి స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సహాయం

**తమ చిన్ననాటి స్నేహితుడు అనారోగ్యంతో కష్టాల్లో ఉన్నాడని తెలిసి అండగా నిలిచిన స్నేహితులు.**

**31 వేల రూపాయల ఆర్థిక సహాయం, నిత్యావసర వస్తువులు అందించిన మిత్ర బృందం.**



**కొమరోలు పెన్ పవర్ ఫిబ్రవరి 22**

చిన్నతనంలో తమతో కలిసి ఆడుతూ పాడుతూ ,ఒకే పాఠశాలలో చదివిన తోటి మిత్రుడు అనారోగ్యంతో ,కష్టాల కడలిలో ఉన్నాడని తెలుసుకున్న చిన్ననాటి స్నేహితులు చలించి పోయారు. వివరాల్లోకి వెళితే. .. కొమరోలు లోని ప్రభుత్వ హైస్కూల్లో 2003- 2004 విద్యా సంవత్సరంలో 10వ తరగతి చదివిన విద్యార్థులలో కొమరోలు మండలం సర్వే రెడ్డి పల్లి గ్రామానికి చెందిన దగ్గుపాటి సుబ్బయ్య ఒకరు. 10వ తరగతి అనంతరం స్నేహితులు ఎవరికి వారుగా విడిపోయారు. పేద కుటుంబానికి చెందిన దగ్గుపాటి సుబ్బయ్య వ్యవసాయ కూలీల జీవనం సాగిస్తూ కుటుంబాన్ని పోషించుకుంటూ వస్తున్నాడు. అయితే గత మూడు సంవత్సరాల క్రితం సుబ్బయ్య తీవ్ర అనారోగ్యానికి గురికావడంతో అతని రెండు కాళ్లు సచ్చుబడి నడవలేని స్థితిలో మంచానికి పరిమితమై జీవిస్తున్నాడు. ఆయన కేవలం మూడు చక్రాల బండిలో వ్యక్తిగత పనులు మాత్రమే చేసుకోగలుగుతున్నాడు. సుబ్బయ్య భార్య వ్యవసాయ కూలీగా పనిచేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్నది. సుబ్బయ్య దంపతులకు ఇద్దరు అమ్మాయిలు, ఒక కుమారుడు ఉన్నారు. సుబ్బయ్య దీనస్థితి, అనారోగ్య పరిస్థితులను తెలుసుకున్న అలనాటి స్నేహితులు రవీంద్రారెడ్డి, హార్లీ జయరాజ్ ,ఆర్ వి రామయ్య ,సత్యం ,సాంబ తదితరులు ఒక బృందంగా ఏర్పడి, మరి కొంతమంది తమ చిన్ననాటి స్నేహితులతో కలసి 31 వేల రూపాయల ప్రోగు చేశారు. సదురు మొత్తం తో పాటు నాలుగు వేల రూపాయల విలువచేసే బియ్యం, నూనె ప్యాకెట్లు, కందిపప్పు, తదితర నిత్యాసర వస్తువులను సుబ్బయ్య కుటుంబానికి అందజేశారు. దీనితో సుబ్బయ్య కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం చేశారు. తమ చిన్ననాటి స్నేహితుని ఆర్థిక ఇబ్బందులను తెలుసుకొని సహాయం అందజేసి ఆదుకున్న స్నేహితులకు సుబ్బయ్య ఆయన కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు. కన్న తల్లిదండ్రులకు, రక్తసంబంధీకుల సహాయం చేసేందుకు వెనుకాడుతున్న నేటి రోజులలో చిన్ననాటి స్నేహితుని ఆర్థిక పరిస్థితిని తెలుసుకొని సహాయం చేసేందుకు ముందుకు రావడం అభినందనీయం హర్షణీయమని సుబ్బయ్య భార్య భావోద్వేగంతో తెలిపింది. చిన్ననాటి స్నేహితులు చూపిన ప్రేమ అనురాగాలు ఔదార్యానికి ఆ గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఆ కార్యక్రమంలో పలువురు చిన్ననాటి స్నేహితులు గ్రామస్తులు సుబ్బయ్య అతని కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## శ్రీ నారాయణస్వామి దేవస్థానంలో మహాశివరాత్రి ఏర్పాట్లపై సమీక్ష



**సి యస్ పురం, పెన్ పవర్, ఫిబ్రవరి 22**

సి యస్ పురం మండలంలోని మిట్టపాలెం గ్రామంలో వెలసిన పవిత్ర పుణ్యక్షేత్రం శ్రీ నారాయణ స్వామి వారి దేవస్థానంలో శ్రీ నారాయణ స్వామి దేవస్థానం వ్యవస్థాపక ధర్మకర్త కొమ్మినేని చిన్న ఆదినారాయణ, దేవస్థానం కార్యనిర్వాహణాధికారి గిరిరాజు నరసింహ బాబు ఆధ్వర్యంలో వివిధ శాఖల అధికారులు, విలేకరులకు సమీక్ష సమావేశం నిర్వహించారు, ఈ సందర్భంగా ఈవో నరసింహ బాబు మాట్లాడుతూ భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ముందస్తు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు అలాగే స్వామివారికి భక్తిశ్రద్ధలతో అధిక సంఖ్యలో మహిళలు గండ దీపోత్సవములకు ప్రత్యేక ఏర్పాట్లను చేసినట్లు తెలిపారు భక్తులకు త్రాగునీటి ఏర్పాటు, భక్తులు స్వామివారిని దర్శించుకొనుటకు ప్రత్యేక క్యూలైన్ ఏర్పాట్లు, ఆర్టీసీ బస్సులకు మరియు ప్రైవేట్ వాహనాలకు ప్రత్యేక పార్కింగ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు భక్తుల కోసం భోజన ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు సీఐ భీమ్ నాయక్ మాట్లాడుతూ మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు వేలాదిమంది భక్తులు తరలి వచ్చే అవకాశం ఉన్న దృష్ట్యా తీసుకోవాల్సిన భద్రత ఏర్పాట్లను ప్రత్యేక బందోబస్తు ఏర్పాట్లు చేస్తామని తెలిపారు వాహనదారులు పార్కింగ్ ప్రదేశాలలో వాహనాలను నిలుపుదల చేసుకోవాలని తెలిపారు అనంతరం కనిగిరి డిపో మేనేజర్ షహనా బేగం మాట్లాడుతూ ఈ సంవత్సరము మహాశివరాత్రి వేడుకలకు కనిగిరి డిపో నుండి 40 ప్రత్యేక బస్సులను నడుపుతున్నట్లు తెలిపారు ప్రయాణికులందరూ ఆర్టీసీ బస్సులో ప్రయాణించాలని కోరారు ప్రయాణికులు ఎక్కువైనా ఎడల బస్సులను పెంచుతామని ప్రయాణికులకు ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాటు చేస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో దేవస్థాన వ్యవస్థాపక ధర్మకర్త కొమ్మినేని చిన్న ఆదినారాయణ, దేవస్థాన ఈవో గిరిరాజు నరసింహ బాబు, సిఐ భీమ్ నాయక్, ఎస్సై ఆర్ సుమన్, కనిగిరి డిపో మేనేజర్ షహనా బేగం, కొమ్మినేని వెంకట్రావు, విద్యుత్ సిబ్బంది, వైద్య ఆరోగ్య సిబ్బంది మరియు రిపోర్టర్స్ వివిధ శాఖల అధికారులు పాల్గొని సమీక్షించారు.

## శభాష్ మంత్రి డోలా





**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు,పెన్ పవర్ ఫిబ్రవరి 22**

గాయపడిన గురుకుల విద్యార్థికి రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి రూ.2 లక్షలు సీఎం.ఆర్.ఎఫ్ నిధులు మంజూరు చేయించారు. రెండు రోజుల క్రితం వేడిపాలు మీద పడి టంగుటూరు జ్యోతిబాపులే గురుకుల 5 తరగతి విద్యార్థి మధుమోహన్ తీవ్రంగా గాయపడ్డాడు. ఆస్పత్రిలో విద్యార్థిని పరామర్శించిన మంత్రి డోలా శ్రీ బాల వీరాంజ నేయస్వామి సీఎం.ఆర్.ఎఫ్ నిధులతో వైద్యం అందిస్తామని హామీ ఇచ్చారు. హామీ ఇచ్చిన మరుసటి రోజే ముఖ్యమంత్రి కార్యాలయం తో మాట్లాడి మంత్రి రూ.2 లక్షల సీఎం ఆర్.ఎఫ్.ఎల్.ఓసి మంజూరు చేయించారు. ఈ ఎల్.ఓ.సి ని విద్యార్థి తల్లిదండ్రులు శనివారం నాడు ఆసుపత్రి యాజమాన్యానికి అందజేశారు. ఈ సందర్భంగా ప్రత్యేక శ్రద్ధ తీసుకుని వైద్యం చేయించినందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి విద్యార్థి తల్లిదండ్రుల కృతజ్ఞతలు తెలిపారు.

## అంబవరం జడ్పీహెచ్ఎస్ లో 25న పూర్వ విద్యార్థుల సమావేశం

**సి యస్ పురం, పెన్ పవర్, ఫిబ్రవరి 22.**


సిఎస్పురం మండలంలోని అంబవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులు సమావేశం ఈనెల 25వ తేదీ ఉదయము 11 గంటలకు సమావేశం నిర్వహిస్తున్నట్లు పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షుడు ఎం వి నేతాజీ సుబ్బారెడ్డి, కార్యదర్శి జివి కృష్ణంరాజు, ట్రెజరర్ ఎం వి భాస్కర్ రెడ్డి లు ఒక ప్రకటనలో తెలిపారు పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థులందరూ ఈ సమావేశానికి హాజరై పాఠశాల అభివృద్ధికి సహకరించాలని కోరారు.

# ముటుకుల ఫీల్డ్ అసిస్టెంట్‌ని సస్పెండ్ చేయాలి

## ఎస్సీ,బీసీలకు వచ్చిన హౌసింగ్ బిల్ళు మార్చుకున్న ఫీల్డ్ అసిస్టెంట్ -అధికారం ఉంటే ఏదైనా చేయొచ్చు

## అధికారుల సహాయంతో బిల్లులు మార్చుకున్న ఉపాధి సిబ్బంది -అధికార మదంతో అవినీతికి పాల్పడుతున్న ఫీల్డ్ అసిస్టెంట్





Period and Work on which Employment Given

| S.No | Name of Applicant | Month & Date from which employment requested | No of Days | Work Name | MSR No. | Total Amount of Work Done | Payment Due |
|---|---|---|---|---|---|---|---|
| 1 | Gadde Soma Shankar | 31/07/2024 | 5 | Constru of State Scheme House for Individuals Mutukula Yarradesi Nagaiah (0208002013/IF/19187011313839) | 21262 | 1360 | 0 |
| 2 | Gadde Varalakshmi | 31/07/2024 | 5 | Constru of State Scheme House for Individuals Mutukula Yarradesi Nagaiah (0208002013/IF/19187011313839) | 21262 | 1360 | 0 |
| 3 | Gadde Soma Shankar | 19/08/2024 | 7 | Constru of State Scheme House for Individuals Mutukula Yarradesi Nagaiah (0208002013/IF/19187011313839) | 21488 | 1904 | 0 |
| 4 | Gadde Varalakshmi | 19/08/2024 | 7 | Constru of State Scheme House for Individuals Mutukula Yarradesi Nagaiah (0208002013/IF/19187011313839) | 21488 | 1904 | 0 |
| 5 | Gadde Soma Shankar | 28/08/2024 | 5 | Constru of State Scheme House for Individuals Mutukula Yarradesi Nagaiah (0208002013/IF/19187011313839) | 21548 | 1360 | 0 |
| 6 | Gadde Soma Shankar | 12/09/2024 | 5 | Constru of State Scheme House for Individuals Mutukula Mallavarapu Babu Rao (0208002013/IF/19187011313834) | 21760 | 1360 | 0 |
| 7 | Gadde Varalakshmi | 12/09/2024 | 5 | Constru of State Scheme House for Individuals Mutukula Mallavarapu Babu Rao (0208002013/IF/19187011313834) | 21760 | 1360 | 0 |
| 8 | Gadde Soma Shankar | 10/10/2024 | 3 | Constr of State scheme House for Individuals [illegible] (020800201[illegible] | | | |
| | Sub Total FY 2425 | | 42 | | | | |

**పుల్లల చెరువు పెన్ పవర్ ఫిబ్రవరి 22**

పేదలకు ఉపాధి పనులు కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన ఉపాధి హామీ పథకం అక్రమార్కులకు ఉపాధి వనరుగా మారింది.ఫీల్డ్ అసిస్టెంట్‌లు, టెక్నికల్ అసిస్టెంట్లు అధికారులు కలిసి ఉపాధి పేరుతో కోట్ల రూపాయలు అవినీతికి పాల్పడి సొమ్మును మెక్కేస్తున్నారు. కూటమి ప్రభుత్వంలో అవినీతికి పాల్పడితే తాట తీస్తాం అని డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చేసిన వ్యాఖ్యలు అప్పట్లో పెను దుమారం రేపింది. కాని ఆ వ్యాఖ్యలకు భిన్నంగా పుల్లల చెరువు మండలం ముటుకుల గ్రామ పంచాయితీలో ఫీల్డ్ అసిస్టెంట్ ఎస్సీ,బీసీలకు మల్లవరపు మరియబాబు, యరదేశి నాగయ్య తండ్రీ వెంకటేశ్వర్లు, కందుల జకర్య వారికీ గత ప్రభుత్వంలో వచ్చిన ప్రధాన మంత్రీ యోజన పథకం కింద హౌసింగ్ బిల్లులు గద్దె సోమ శంకర్, గద్దె వరలక్ష్మి పేర్లు మీద అధికారుల సాయ సహాయకారంతో మార్చుకున్న వైనం వెలుగు చూసింది. ఆ గ్రామ పంచాయితీ ప్రజలకు ఉపాధి చూపించాల్సిన ఫీల్డ్ అసిస్టెంట్ పేదలకు వచ్చిన హౌసింగ్ బిల్లులు మార్చుకోవటం ఎంతవరకు న్యాయం అని బాధితులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇదే సమస్య పై ఒంగోలు పీడీ ఆఫీస్ స్పందన కార్యక్రమంలో పీడీ జోసఫ్ కుమార్ అందజేసినట్లు వారు తెలియజేశారు. పుల్లల చెరువు మండల పరిషత్ కార్యాలయం ఆవరణంలో శనివారం జరిగిన సామజిక తనిఖీ సమావేశంలో పిడీ కి ముటుకుల గ్రామస్తులు ఆయన దృష్టికి తీసుకెళ్లి ఫీల్డ్ అసిస్టెంట్ నీ సస్పెండ్ చేసి కఠిన చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఉపాధి పనులు మొదలు కాకుండానే ఇంతటి అవినీతికి పాల్పడితే పనులు మొదలు పెట్టాకా ఇంకెంత అవినీతికి పాల్పడతారో అని ఆ గ్రామ పంచాయితీ ప్రజలల్లో కలవరం మొదలైంది. తనను నమ్మి పనిని అప్పజెప్పితే ఇలా బిల్లులు మార్చుకొని అవినీతికి పాల్పడుతాడని మేము అనుకోలేదని వారు వాపోయారు. ఇటు వంటి వారినీ సస్పెండ్ చేసి విధుల నుండి తప్పించాలని వారు డిమాండ్ చేశారు.

## ఏపీ మోడల్ స్కూల్ లో ఆరవ తరగతి ప్రవేశాలకు దరఖాస్తు ఆహ్వానం





**కనిగిరి ఆర్సీఇంచార్జ్, పెన్ పవర్, ఫిబ్రవరి 22**

కనిగిరి నియోజకవర్గంలోని ప్రాథమిక పాఠశాలలో ఐదో తరగతి పూర్తి చేసుకుని ఆరో తరగతి లోనికి అడుగుపెడుతున్న విద్యార్థుల కొరకు ఏపీ మోడల్ స్కూల్ దరఖాస్తుల కొరకు ఆహ్వానిస్తున్నట్లు కనిగిరి ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ శ్రీమతి డా. పద్మావతి తులసి తెలిపారు. ఆంధ్రప్రదేశ్ లోని 164 ఆదర్శ పాఠశాలలో ప్రవేశాల కొరకు విద్య శాఖ కమిషనర్ విజయరామరాజు నోటిఫికేషన్ జారీ చేయడం జరిగిందని, కనిగిరి నియోజకవర్గం లోని 6 మండలాల నందు ఉన్న ప్రాథమిక పాఠశాలలో ఐదవ తరగతి పూర్తి చేసుకుని ఆరో తరగతి లోనికి ప్రవేశించనున్న విద్యార్థుల కొరకు కనిగిరి ఏపీ మోడల్ స్కూల్ దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. దరఖాస్తు చేసుకునే విద్యార్థిని, విద్యార్థులు ఈనెల 25వ తేదీ నుండి ఆన్లైన్ ద్వారా చేసుకోవచ్చని ఓసి, బిసి విద్యార్థులు 150 రూపాయలు ఎస్సీ, ఎస్టి విద్యార్థులు 75 రూపాయలు ఆన్లైన్ రుసుము చెల్లించవలసి ఉంటుందని వెబ్సైట్ కొరకు ను సందర్శించాలని ఆన్లైన్ దరఖాస్తు మార్చి 31 వరకు ఉంటుందని, ఏప్రిల్ 20న పరీక్షతోపాటు అదే రోజు ఫలితాలను ప్రకటించడం జరుగుతుందని తెలిపారు. ఏప్రిల్ 27వ తేదీ మెరిట్ లిస్ట్ ఆధారంగా ఎంపిక జరుగుతుందని ఏప్రిల్ 30న సర్టిఫికెట్ల పరిశీలన, అనంతరం జూన్ నెల విద్యా సంవత్సరం ప్రారంభంలో ఆరవ తరగతిలో విద్యార్థులకు ప్రవేశంతో పాటు బోధన ఉంటుందని ఆమె తెలిపారు.

## అన్నా, కె.పిలను కలసిన శ్రీనివాసరెడ్డి





**పొదిలి, పెన్ పవర్ ఫిబ్రవరి 22**

రాష్ట్ర వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పంచాయితీ రాజ్ విభాగపు కార్యదర్శిగా నియమితులైన సానికొమ్ము శ్రీనివాసరెడ్డి శనివారం నాడు మాజీ శాసనసభ్యులు, సీనియర్ వైకాపా నాయకులు కెపి కొండారెడ్డి , మాజీ శాసనసభ్యులు మార్కాపురం నియోజకవర్గ వైకాపా ఇన్చార్జి అన్నా రాంబాబు లను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు తనకు పదవి వచ్చిన సందర్భాన్ని పునస్కరించుకొని శ్రీనివాసరెడ్డి వారిని కలసి తన కృతజ్ఞతలు తెలిపారు అలాగే ముందుగా కొండారెడ్డి, రాంబాబు లను శాలువలు, పూలదండలతో సత్కరించి తన అభిమానాన్ని చాటుకున్నారు ఈ కార్యక్రమంలో శ్రీనివాసరెడ్డి తో పాటు వైకాపా నాయకులు గోలమారి చెన్నారెడ్డి, కే వెంకట సుబ్బారెడ్డి, జి శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

## మిరియం వారి వివాహ వేడుకల్లో పాల్గొన్న దారపనేని

**పెన్ పవర్,పామూరు, ఫిబ్రవరి 22**

మండలం తూర్పు కోడిగుడ్లపాడు పంచాయతి పరిధిలోని పోతవరం గ్రామ వాస్తవ్యులు మిరియం సుబ్బరాయుడు, వైదేహి దంపతుల కుమారుడు చిరంజీవి వెంకటేష్, కడప జిల్లా పోరుమామిళ్ల మండలం కమ్మవారిపల్లె గ్రామ వాస్తవ్యులు చెరుకూరి చెన్నకేశవులు, లక్ష్మీదేవి దంపతుల కుమార్తె చరిత ల వివాహ వేడుకలు శనివారం రాత్రి గుంటూరు పట్టణంలోని కొమ్మినేని గార్డెన్స్ నందు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ వివాహ వేడుకల్లో కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ పాల్గొని వధూవరులను అక్షింతలతో ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు. ఈ వివాహ వేడుకల్లో తూర్పు కోడిగుడ్లపాడు మాజీ సర్పంచ్ దారపనేని జనార్దన్ రావు అండ్ బ్రదర్స్, మిరియం, గురువయ్య, నాగినేని రమేష్ బాబు, మోపాడు తెలుగుదేశం పార్టీ నాయకులు గుర్రం వెంకటేశ్వర్లు, మిరియం వారి కుటుంబ సభ్యులు, చావ వారి కుటుంబ సభ్యులు, చెరుకూరి వారి కుటుంబ సభ్యులు , బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు పాల్గొని వధూవరులను అక్షింతలతో ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు.



## ఎస్సీ ఎస్టీ బాధితులకు రిలీఫ్..

# ఉద్యోగాలు ఇవ్వాలి

## - డిఆర్ఓను కోరిన దళిత నేత నీలం

**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు,పెన్ పవర్ ఫిబ్రవరి 22**

ఎస్సీ ఎస్టీ కేసుల్లో శిక్ష పడిన కేసుల్లో తీర్పు కాపీలను తెప్పించి బాధితులకు రిలీఫ్, ఉద్యోగాలు ఇప్పించాలని ప్రకాశం జిల్లా డిఆర్ఓ ఓబులేసుని శనివారం దళిత హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షుడు నీలం నాగేంద్రరావు కోరారు. ఎస్సీ ఎస్టీ కోర్టు తీర్పు వెలువరించిన బూరగ రత్నబాబు హత్య కేసులో రిలీఫ్, ఉద్యోగం తల్లి ఎస్ దేవమ్మ చెల్లి సునీత కి ఇవ్వాలన్నారు. 2015 సంవత్సరంలో మార్టూరు పోలీస్ స్టేషన్లో నమోదైన క్రైం మ్ నెంబర్ 76 /15 బూరగ రత్నబాబు హత్య కేసులో అప్పటి జీవో ప్రకారం 5 లక్షల 62,500 మాత్రమే రిలీఫ్ మంజూరు చేశారన్నారు. అప్పుడు ఎస్సీ ఎస్టీ హత్య కేసులో కూడా 75% మాత్రమే రిలీఫ్ మంజూరు చేసేవారన్నారు. మిగిలిన 25% కోర్టు ముద్దాయిలకు శిక్ష విధిస్తేనే కలెక్టర్ 25% రిలీజ్ మంజూరు చేసే వారన్నారు. ఈ కేసులో చనిపోయిన బూరగ రత్న బాబుకు పెళ్లి కానందున డిగ్రీ చదివిన చెల్లెలు సునీతకు ఉద్యోగం ఇవ్వాలని కలెక్టర్ కు అర్జీ పెట్టుకుందన్నారు. కొంతమంది మైనారిటీ కూడా తీరని కరిష్మా చేత తనకు ఉద్యోగం ఇవ్వాలని కలెక్టర్ కు పోటీ పిటిషన్ ఇప్పించారన్నారు. రాజకీయ పోలీసుల వేధింపులు తట్టుకోలేక రత్నబాబు తల్లి చెల్లి గుంటూరు వెళ్ళిపోయారని తెలిపారు. ఈ క్రమంలో ఈనెల 18 సోమవారం ఒంగోలు ఎస్సీ ఎస్టీ కోర్టు బూరగ రత్న బాబు హత్య కేసులో 8 మంది ముద్దాయిలకు జీవిత శిక్ష విధించింది కావున ఈ కేసులో జడ్జిమెంట్ కాపీని త్వరగా తెప్పించి బాధిత కుటుంబానికి చట్ట ప్రకారం రావాల్సిన రిలీఫ్, ఉద్యోగం ఇప్పించాలని పదేళ్ల క్రితం మంజూరు చేసిన రిలీఫ్ కాపీ, ఆన్లైన్ కోర్టు జడ్జిమెంట్ కాపీ డిఆర్ఓ ఓబులేసుకు నీలం నాగేంద్రరావు అందించారు. పదేళ్ల నుండి ఎస్సీ ఎస్టీ కేసుల్లో శిక్షలు పడిన జడ్జిమెంట్ కాపీలు కలెక్టరేట్ కు రావట్లేదన్నారు. తాను రాతపూర్వకంగా జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేసి ఎస్సీ ఎస్టీ కోర్టుకు పంపించిన ఎస్సీ ఎస్టీ కోర్టు నుండి జడ్జిమెంట్ కాపీలు రాలేదన్నారు. స్పందించిన డిఆర్ఓ ఓబులేసు ఎస్సీ ఎస్టీ కోర్టు నుండి జడ్జిమెంట్ కాపీలు తెప్పించాలని మెజిస్టేరియల్ సెక్షన్ సూపరింటెండెంట్ ను ఆదేశించారు. డి ఆర్ వో ను కలిసిన వారిలో మాల మహానాడు అధ్యక్ష కార్యదర్శులు దారా అంజయ్య, కాకుమాను రవి, శ్రీహరి తదితరులు ఉన్నారు.



## నీటి ఎద్దడి నివారణకు చర్యలు చేపట్టాలి

### - మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి



**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు,పెన్ పవర్ ఫిబ్రవరి 22**

కొండపి నియోజకవర్గంలో అన్ని గ్రామాలకు ఇబ్బంది లేకుండా మంచినీరు సరఫరా చేయాలని సంబంధిత అధికారులను రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి ఆదేశించారు. శనివారం నాడు తూర్పునాయుడుపాలెం లోని క్యాంపు కార్యాలయంలో కొండపి నియోజకవర్గ గ్రామీణ నీటి సరఫరా అధికారులతో మంత్రి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రానున్న వేసవిలో నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో ప్రజలకు ఇబ్బందులు లేకుండా మంచినీరు అందించాలన్నారు. అందుకు తగిన ప్రణాళిక రూపొందించుకోవాలని సూచించారు. నియోజకవర్గంలో ఎంత నీరు అవసరం ఉంది, నీటి సరఫరాకు ఏమైనా సమస్యలున్నాయా అని సంబంధిత విషయాలను అధికారులను మంత్రి అడిగి తెలుసుకున్నారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని, అధికారులంతా బాధ్యతాయుతంగా పనిచేసి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని ఈ సందర్భంగా మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు.

## విద్యార్థులు చక్కగా చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలి

### తెలుగుదేశం పట్టణ అధ్యక్షులు ముల్లాకుద్దూస్






**పొదిలి, పెన్ పవర్ ఫిబ్రవరి 22**

విద్యార్థులు చక్కగా చదువుకొని భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు ముల్లా కుద్దూస్ కోరారు శనివారం నాడు స్థానిక ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల లో యాన్యువల్ డే వేడుకలు ఘనంగా జరిగాయి ఈ కార్యక్రమంలో పాల్గొన్న కుద్దూస్ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించడం ద్వారా ఉన్నత స్థానాలకు ఎదగడంతోపాటు తమ తల్లిదండ్రుల ఆశలు ఆశయాలను సఫలం చేయాలని సూచించారు అనంతరం ముల్లా ముజీబ్, షేక్ నజీర్ భాష ల జ్ఞాపకార్థంగా మహిళా కబాడీ క్రీడాకారులకు దేశం పార్టీ యువ నాయకులు ముల్లారబ్బా నీ, ముల్లా పండుగౌస్ దుస్తులు బహుకరించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కరిమున్ బీబీ, ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన కదిరి పార్థసారథి



**సి యస్ పురం, పెన్ పవర్, ఫిబ్రవరి 22**

సిఎస్ పురం గ్రామానికి చెందిన యాసం వెంకటేశ్వర్లు కుమారుడు శ్రీకాంత్ ,వెన్నెల వివాహం ఇటీవల జరిగింది. శనివారం కదిరి బాబురావు విద్యాసంస్థల సెక్రటరీ కరస్పాండెంట్ కదిరి పార్థసారథి వెంకటేశ్వర్లు నివాసానికి వెళ్లి నూతన వధూవరులను ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ మునగల నారాయణ రెడ్డి,ఉప సర్పంచ్ తీకె నం బాబురావు,సంగిశెట్టి పీరయ్య ,నున్నా నారాయణ తదితరులు పాల్గొన్నారు.


# సాని కొమ్ముకు సత్కరించిన వైకాపా నాయకులు



**పొదిలి, పెన్ పవర్ ఫిబ్రవరి 22**

రాష్ట్ర వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పంచాయతీరాజ్ విభాగపు కార్యదర్శి సానికొమ్ము శ్రీనివాసరెడ్డి ని శనివారం నాడు వైకాపా నాయకులు ఘనంగా సత్కరించారు వైకాపా రాష్ట్ర కార్యదర్శిగా ఆ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి నియమించారు ఈ సందర్భాన్ని పురస్కరించుకొని పొదిలిలోని శ్రీనివాసరెడ్డి స్వగృహంలో పలువురు వైకాపా నాయకులు కలసి శాలువలు, పూలదండలతో సత్కరించి, శుభాకాంక్షలు తెలియజేశారు శ్రీనివాసరెడ్డి నాయకత్వంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మరింత పటిష్టంగా రూపుదిద్దుకుంటుందని వారు తమ ఆశాభావాన్ని వ్యక్తం చేశారు శ్రీనివాసరెడ్డిని కలసి సత్కరించిన వారిలో మర్రిపూడి మండల పరిషత్ అధ్యక్షులు వాకా వెంకటరెడ్డి, మాజీ పొదిలి మండల పరిషత్ అధ్యక్షులు కే నరసింహారావు, మాజీ పొదిలి మండల జడ్పిటిసి సాయి రాజేశ్వర్, గుజ్జుల సంజీవరెడ్డి తదితరులు ఉన్నారు.

# మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్‌కు ఘన నివాళులు



**కార్పొరేషన్ ఒంగోలు,పెన్ పవర్ ఫిబ్రవరి 22**

భారత దేశ తొలి విద్యా శాఖామంత్రి, స్వాతంత్ర్య సమరయోధులు భారతరత్న డాక్టర్ మౌలానా అబుల్ కలాం ఆజాద్ 67వ వర్ధంతి సందర్భంగా శనివారం ముస్లిం ప్రజాసంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో నాయకులు ఒంగోలు పాత కూరగాయల మార్కెట్ దగ్గర ఉన్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడారు. దేశ విభజనను తీవ్రంగా వ్యతిరేకించిన గాంధేయవాది ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు భారత దేశానికి తొలి విద్యాశాఖ మంత్రిగా పనిచేసి విద్యా వ్యవస్థ లో గొప్ప మార్పులు చేసారని అలాంటి మేధావి త్యాగానికి సముచిత గౌరవాన్ని కల్పించాల్సి భాద్యత ప్రభుత్వాల పై ఉందన్నారు. విద్యాలయాలలో తొలి విద్యాశాఖ మంత్రి జయంతి, వర్ధంతి కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా రేపటి తరానికి మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ స్ఫూర్తి కలిగించినట్లు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు న్యాయవాది షేక్ కరిముల్లా, ముస్లిం ప్రజాసంఘాల నాయకులు పఠాన్ కరిముల్లా ఖాన్, ముస్లిం ప్రజా సంఘాల నాయకులు సయ్యద్ ఇస్మాయిల్, షేక్ మహమ్మద్ రఫీ, సయ్యద్ హుస్సేన్, పఠాన్ మసూద్ ఖాన్, షేక్ రహమాన్, కార్మిక సంఘం నాయకులు తంబి శ్రీనివాసులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**అర్ధవీడు, పెన్ పవర్, ఫిబ్రవరి 22**

కంభంలోని 132/33 కెవీ సబ్ స్టేషన్ పరిధి లో మరమత్తుల కారణంగా కంభం సబ్ డివిజన్ పరిధి లోని బేస్తవారిపేట మండలం, అర్ధవీడు మండలం లోని అన్నీ గ్రామాలు మరియు కంభం మండలం లోని 33/11 కెవి సబ్ స్టేషన్ యల్ కోట, చిన్న కంభం, ఎర్ర బాలెం, రావిపాడు సబ్ స్టేషన్ ల పరిధి లోని గ్రామాలలో 23-02-2025 ఉదయం గం.9:00 ల నుండి మధ్యానం 01:30 ల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడనని డిప్యూటి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె శ్రీనివాస్ శనివారం ఒక ప్రకటన లో తెలిపారు. ఈ అసౌకరానికి చింతిస్తున్నామని తెలిపారు. ఆ గ్రామాల ప్రజలు గమనించి సహకరించగలరని కోరుచున్నాము.



# రోడ్లపై చెత్త వేసిన వారికి 500 రూపాయలు జరిమా తప్పదు

**జిల్లా పంచాయతీ అధికారి ఆదేశాల మేరకు కొమరోలు పట్టణంలో పర్యటించిన పంచాయతీ కార్యదర్శి డి బ్రహ్మయ్య పంచాయతీ కార్యదర్శులు సిబ్బంది.**

**ప్రజలకు తడి చెత్త ,పొడి చెత్త, ప్రమాదకరమైన చెత్త విభజనపై అవగాహన .**

**ఇంటి పన్ను ,నీటి పన్ను ,వ్యాపార సంస్థల లైసెన్సులు తదితర వాటిని సకాలంలో చెల్లించాలి.**

**పారిశుద్ధ్యం ,పరిశుభ్రతకు సహకరించాలని ప్రజలకు విజ్ఞప్తి.**







**కొమరోలు పెన్ పవర్ ఫిబ్రవరి 22.**

జిల్లా పంచాయతీ అధికారి ఆదేశాల మేరకు కొమరోలు గ్రామపంచాయతీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ దేవరశెట్టి బ్రహ్మయ్య, గ్రామ సచివాలయాల కార్యదర్శులు జనార్దన్ రెడ్డి ,శ్రీనివాసులు తమ సిబ్బంది, పారిశుద్ధ కార్మికులతో కలిసి శనివారం ఉదయం మధ్యాహ్నం రెండు విడతలుగా కొమరోలు పట్టణంలోని వీధులలో పర్యటించి తడి చెత్త ,పొడి చెత్త, ప్రమాదకర చెత్త ఏ విధంగా విభజించాలో ప్రజలకు అవగాహన కల్పించారు .శనివారం ఉదయం 6 గంటల నుంచి దాదాపు తొమ్మిది గంటల వరకు ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ బ్రహ్మయ్య, కొమరోలు ఒకటి రెండు గ్రామ సచివాలయాల కార్యదర్శులు జనార్దన్ రెడ్డి, శ్రీనివాసులు, గ్రామ సచివాలయాల సిబ్బంది పారిశుధ్య కార్మికులు ధరించే జర్కిన్ కోటు ధరించి వీధులలో చెత్త సేకరణ బండ్ల వెంట పర్యటించారు .ఆ సందర్భంగా వారు ప్రజలకు తడి చెత్త, పొడి చెత్త, ప్రమాదకర చెత్త ను ఎలా విభజించాలో ,సేకరించిన చెత్త ఎలా సిగ్రిగేషన్ అవుతుందో వివరించారు. తడి చెత్తకిందికి ఆహార వ్యర్థాలు ,కూరగాయలు, పండ్లు, పండ్ల తొక్కలు, మాంసం, కోడిగుడ్ల పెంకులు, పువ్వులు, పాడైపోయిన ఆహార పదార్థాలు, కొబ్బరి పీచు ,టీ ,కాఫీ పొడి బ్యాగులు, తోట వ్యర్థాలైన ఆకులు, కొమ్మలు ,రాలిన పువ్వులు వస్తాయని తెలిపారు, అలాగే పొడి చెత్త కిందికి ప్లాస్టిక్ ప్యాకింగ్ కవర్లు, పాలకవర్లు ,కూల్ డ్రింక్ అండ్ వాటర్ బాటిల్స్ ,ఇతర విరిగిన ప్లాస్టిక్ వస్తువులు, పేపర్ అట్టపెట్టెలు ,న్యూస్ పేపర్, కప్పులు, పేపర్ ప్లేట్లు, మెటల్, ఇనుము ,అల్యూమినియం, స్టీల్ పాత్రలు, ఎలక్ట్రానిక్ వ్యర్థాలు, సిడిలు ,పాడైపోయిన టీవీలు, కంప్యూటర్లు ,ఫోన్లరిమోట్లు ,తోలు వస్తువులు, రబ్బరు, వస్త్రాలు, థర్మకోలు ,గాజు ,కర్ర ,చెక్క వస్తువులు వస్తాయన్నారు. ప్రమాదకర చెత్త కిందికి వాడిన సిరంజీలు ,పాత బ్యాటరీలు, వాడిన పెయింట్ డబ్బాలు, బ్రష్షులు, పాత మందులు ,స్ప్రేలు, సెంటు డబ్బాలు ,నెయిల్ పాలిష్, షూ పాలిష్ , క్రిమిసంహారక సంహారక మందుల కాళీ డబ్బాలు, బ్యాండేజీ వస్త్రాలు తదితర వ్యర్థాలు వస్తాయని వివరించారు. భూమిలో కలిసి కుళ్లిపోయే పదార్థాలన్నీ తడి చెత్త కిందకు వస్తాయని, భూమిలో కలిసిపోకుండా చాలా కాలం పాటు అలాగే నిల్వ ఉండే వ్యర్థాలు అన్ని కూడా పొడి చెత్త కిందికి వస్తాయని ఆయన పేర్కొన్నారు. ఐ వి ఆర్ ఎస్ ద్వారా వచ్చే ఫోన్ కాల్స్ కు ప్రజలు ఎలా స్పందించాలో ఎలా సమాధానం చెప్పాలో వారు వివరించారు .ఇక బహిరంగ ప్రదేశాలలో ,వీధి రోడ్లపై చెత్తాచెదారాన్ని వేయరాదని, ప్రతినిత్యం ఇంటింటికి వచ్చే చెత్త సేకరణ రిక్షాలు ఆటోలలో మాత్రమే చెత్తని వేయాలని వారు సూచించారు .అందుకు విరుద్ధంగా బహిరంగ ప్రదేశాలలో వీధి రోడ్లపై నిర్లక్ష్యంగా చెత్త వేసే వారికి ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ చట్టం 2018 అనుసరించి 500 రూపాయల పైగా జరిమానా ఊహించవలసి వస్తుందని ఆయన హెచ్చరించారు. కావున కొమరోలు పట్టణంలోని ప్రజలు తమ ఇళ్ల పన్ను ,నీటి పన్నులను సకాలంలో చెల్లించి రసీదులు పొందాలని, అలాగే అన్ని రకాల వ్యాపారస్తులు తమ వ్యాపార సంస్థలకు లైసెన్సులు తప్పనిసరిగా పొంది గ్రామపంచాయతీ అభివృద్ధికి సహకరించాలని ఆయన కోరారు. ప్రజల నుంచి వ్యాపారస్తుల నుంచి సకాలంలో పన్నులు, లైసెన్సు డిపాజిట్లు అందగలిగితే ప్రజలకు తాగునీరు, పారిశుద్ధ్యం విద్యుత్ సౌకర్యం తదితర కనీస సౌకర్యాలు కల్పనకు అవకాశం ఉంటుందని కావున ప్రజలందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు ఆ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు జనార్దన్ రెడ్డి, శ్రీనివాసులు ,గ్రామ సచివాలయాల సిబ్బంది ,పారిశుద్ధ కార్మికులు పాల్గొన్నారు.

# రికార్డు ట్యాంపరింగుపై విచారణ జరిపించండి

**- రెవెన్యూ స్పెషల్ చీఫ్ సెక్రటరీ సీసోడియాకు**

**బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు బంకా చిరంజీవి వినతి**



**కార్పొరేషన్ ఒంగోలు,పెన్ పవర్ ఫిబ్రవరి 22**

ఒంగోలు తహసిల్దార్ కార్యాలయంలో డీకే రిజిస్టర్లను ట్యాంపర్ చేశారనే ఫిర్యాదుపై విచారణ జరిపి నివేదిక ఇవ్వాలని రెవెన్యూ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ రాంప్రకాష్ సిసోడియా జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియాను ఆదేశించారు. శనివారం ఒంగోలు వచ్చిన రెవెన్యూ స్పెషల్ చీఫ్ సెక్రటరీ రాంప్రకాష్ సిసోడియాను బీసీ సంక్షేమ సంఘం ప్రకాశం జిల్లా అధ్యక్షుడు బంకా చిరంజీవి కలెక్టరేట్ లో కలిశారు. ఒంగోలు తహశీల్దార్ కార్యాలయంలో డీకే రిజిస్టర్ ట్యాంపర్ అయినట్టుగా అప్పటి తహసిల్దార్ కొండారెడ్డి చిరంజీవి ఇచ్చిన ఎండార్స్మెంటులను చిరంజీవి స్పెషల్ చీఫ్ సెక్రటరీకి అందజేశారు. తన కస్టడీలో ఉండాల్సిన రికార్డు ట్యాంపర్ అయినట్టుగా ఎండార్స్మెంట్ ఇచ్చిన తహసిల్దార్ కొండారెడ్డి చిరంజీవి, రికార్డు ట్యాంపర్ ఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేయకపోవడం అనేక అనుమానాలకు తావిస్తుందన్నారు. ఆఫీసులో రికార్డుల్ని దారిని పోయే వ్యక్తులు ట్యాంపర్ చేసే అవకాశం లేదన్నారు. ఇంటి దొంగలే రికార్డు ట్యాంపర్ చేయడంతో, తహసిల్దార్ కొండారెడ్డి చిరంజీవి పోలీసులకు ఫిర్యాదు చేయలేదని చిరంజీవి సిసోడియాకు ఫిర్యాదు చేశారు. అలాగే కొందరు రెవెన్యూ ఉద్యోగస్తులు ఆదాయానికి మించిన ఆస్తులు కలిగి ఉన్నారని, అసైన్మెంట్ భూములకు తమ కుటుంబ సభ్యుల పేరుతో తమ బంధువుల పేరుతో పట్టాలు తీసుకుంటున్నారని చిరంజీవి సిసోడియ దృష్టికి తీసుకువచ్చారు. సంతనూతలపాడు, ఒంగోలు మండలాలలో ఖరీదైన ప్రభుత్వ భూముల్లో మంజూరైన ఇళ్ళ పట్టాల జాబితాలో రెవెన్యూ ఉద్యోగుల కుటుంబ సభ్యుల పేర్లు నమోదైన వివరాలను చిరంజీవి సిసోడియాకు అందించారు. తప్పుడు పద్ధతుల్లో డీకే పట్టాలు పొందటమే కాకుండా, ఈ పట్టాలకు పొజిషన్ చూపించాలని రెవిన్యూ ఉన్నత అధికారులపై కోర్టులో వేసిన కేసులను చిరంజీవి ప్రస్తుత కలెక్టర్ తమీమ్ అన్సారియా వద్ద ధఫేధార్ గా పని చేస్తున్న పోలా శ్రీనివాసులు నిజానికి జూనియర్ అసిస్టెంట్ అని సిసోడియాకు తెలిపారు. కలెక్టర్ ధఫేధార్ గా రెవిన్యూ అధికారులను ప్రభావితం చేసేందుకు పోలా శ్రీనివాసులు ధఫేధార్ గా కొనసాగుతూ, రెవెన్యూ రికార్డుల ట్యాంపరింగ్, డీకే పట్టాల కుంభకోణం ఘటనకు కేంద్ర బిందువు అయ్యాడని ఫిర్యాదు చేశారు. రెవిన్యూ ఆఫీసుల్లో ఉద్యోగాలు ఇప్పిస్తామని నిరుద్యోగ యువతను కూడా మోసగిస్తున్నారని, ఈ క్రమంలో ఒంగోలు వన్ టౌన్ లో నమోదైన క్రిమినల్ కేసు ఎఫ్ఐఆర్ కాపీని చిరంజీవి స్పెషల్ చీఫ్ సెక్రటరీ సిసోడియాకు ఇచ్చారు. స్పెషల్ చీఫ్ సెక్రటరీగా తాను అనేక జిల్లాల్లో పర్యటించానని, తనకు ఇలాంటి అనైతికమైన నేరానికి సంబంధించిన ఫిర్యాదు అందలేదని, తక్షణమే విచారణ జరిపించి నివేదిక ఇవ్వాలని కలెక్టర్ తమీమ్ అన్సారియాను ఆదేశించారని చిరంజీవి తెలిపారు.

# యువతకు ఉద్యోగ కల్పనే ఆశయం - శాసనసభ్యులు ఉగ్ర



**కనిగిరి ఆర్సీఇంచార్జ్, పెన్ పవర్ ఫిబ్రవరి 22**

యువతకు ఉద్యోగ కల్పనే తన ఆశయమని శాసనసభ్యులు డా. ముక్కు ఉగ్రనరసింహారెడ్డి అన్నారు. శనివారం స్థానిక అమరావతి గ్రౌండ్స్ లో జరిగిన కార్యక్రమంలో శాసనసభ్యులు డా. ముక్కు ఉగ్రనరసింహారెడ్డి మాట్లాడుతూ కనిగిరి నియోజకవర్గాన్ని నిరుద్యోగ రహిత ప్రాంతంగా మార్చేందుకు ఎంప్లాయ్ మెంట్ రిజిస్ట్రేషన్ సెల్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇందుకు సంబంధించిన వాల్ పోస్టర్ ను అమరావతి గ్రౌండ్స్ లో విడుదల చేశారు. 10వతరగతి నుంచి పీజీ వరకు చదివిన వారు ఇక్కడ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, అర్హులైన వారిని గుర్తించి వారికి జాబ్ మేళా ఏర్పాటు చేసి తద్వారా ఉద్యోగావకాశాలు కల్పించే అవకాశం ఉంటుందని అన్నారు. అర్హులైన యువత ఇలాంటి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు తమ్మినేని శ్రీనివాసులరెడ్డి, ఎస్ టి ఆర్, పెద్దన్న తదితర టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# షేడ్ నెట్ వ్యవసాయం రైతులకు లాభదాయకం - అవగాహన సదస్సులో వక్తల ఉద్ఘాటన

**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు,పెన్ పవర్ ఫిబ్రవరి 22**

ఖేతి ఫౌండేషన్ వారు షేడ్ నెట్ ఏర్పాటు చేసుకోవడం వలన కలిగే లాభాలను, ఎంత దిగుబడి వస్తుంది, ఎంత కాలంలో పెట్టిన పెట్టుబడి తిరిగి వస్తుంది అనే విషయాలు , ఏ ఏ పంటలు వేసుకోవచ్చు, వారు సంవత్సరం మొత్తం లో అందించే సర్వీసెస్ గురించి రైతులకు పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వక్తలు తెలిపారు. షేడ్ నెట్ వ్యవసాయం పై ఎస్ హెచ్ జి,ఎఫ్ పి ఓ రైతులకు అవగాహన సదస్సు ఒంగోలు, టీటీడీసీ కార్యాలయం నందు టి.నారాయణ, ప్రాజెక్టు డైరెక్టర్, డి.ఆర్.డి.ఏ-వెలుగు వారి ఆధ్వర్యంలో వ్యవసాయ అనుబంధ- జీవనోపాదుల విభాగం వారు షేడ్ నెట్స్ కొరకు ఎంపిక చేయబడిన లబ్దిదారులకు శనివారం అవగాహన సదస్సు ను ఏర్పాటు చేశారు. దీనిలో భాగంగా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల ప్రకారం సెర్ఫ్, రాష్ట్ర ఉద్యానవన శాఖ వారు ఖేతి రక్షక్ సంస్థ వారి మధ్య షేడ్ నెట్ కల్టివేషన్ పై అంగీకార ఒప్పందం కుదుర్చుకున్నారు. ఈ సంవత్సరం రాష్ట్ర వ్యాప్తంగా 250 షేడ్ నెట్ యూనిట్స్ ను మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. ఈ క్రమంలో ప్రకాశం జిల్లాకు 150 యూనిట్స్ సెర్ఫ్ నుండి మంజూరు చేసినట్టు తెలిపారు. జిల్లా లోని 38 మండలాల్లో కూరగాయలు, పూల మొక్కలు, నర్సరీ లు పెంచే రైతులను వెలుగు- డి. ఆర్. డి.ఏ వారి ద్వారా 200 మంది వ్యవసాయ రైతులును గుర్తించడం జరిగిందని అన్నారు. గుర్తించిన రైతులకు టి.టి.డి.సి లో 200 మంది రైతులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఖేతి ఫౌండేషన్ వారు ఈ షేడ్ నెట్ లకు సంబంధించిన యూనిట్ వివరాలు ఈ క్రింద విధంగా తెలియజేశారు.2 : 5.3,22,789/-యూనిట్ ఖరీదు మొత్తం లో 50శాతం సబ్సిడీ ఇస్తారు.50 శాతం లబ్దిదారుడు లోన్ ద్వారా భరించ వలసి వుంటుంది. జిల్లా లోని 38 మండలాలో ఈ పంటలు షేడ్ నెట్ లో ఏ కాలంలో పండించుటకు అనుకూలమైతే రిపోర్టు తయారు చేయాలని, షేడ్ నెట్స్ కు, షేడ్ నెట్ లో వేసే






పంటకు ఇన్సూరెన్స్ వుండాలని ఖేతి ఫౌడేషన్ వారికి సూచించారు. జిల్లా కు ఇచ్చిన టార్గెట్ ను త్వరితగతిన పూర్తి చేసి జిల్లాలో షేడ్ నెట్స్ ను ఏర్పాటు చేయాలని, వారికి అవసర మైన లోన్ ను, వివిధ రకాలైన నీరు, భూ సార పరీక్షలను వెంటనే పూర్తి చేయాలని సదరు సిబ్బంది కి ఆదేశాలు జారీ చేశారు.

ఈ కార్యక్రమంలో ఉద్యాన వన శాఖ అధికారి తేజ రైతులకు షేడ్ నెట్ ఉపయోగాలు గురించి, సబ్సిడీ గురించి తెలియజేశారు. జిల్లా లో షేడ్ నెట్స్ ఏర్పాటు చేయడానికి జిల్లా ఉద్యాన వన అధికారి గోపి రైతులకు అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తారని తెలియజేశారు. ఈ కార్య క్రమాన్ని ఉద్దేశించి ఏపీసీఎన్ఎఫ్ డిపిఎం సుభాషిణి రైతులందరూ పురుగు మందులు లేని వ్యవసాయాన్ని షేడ్ నెట్స్ లో ప్రకృతి వ్యవసాయం చేయాలని అలా పండిచిన పంటలకు అధిక ధర లభిస్తుందని తెలియజేసారు. ఈ కార్య క్రమాన్ని ఉద్దేశించి బాంక్ లింకేజ్ డిపిఎం, కుమారి సునీత మాట్లాడుతూ అరత వున్న లబ్ధి దారులందరికి షేడ్ నెట్ కు అవసరమైన లోన్ ను బాంక్ ద్వారా ఇప్పిస్తామని తెలియజేసారు. ఉన్నతి కో ఆర్డినేటర్ బాల సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ అరత వున్న యస్.సి., యస్.టి లబ్ది దారులందరికి షేడ్ నెట్ కు అవసరమైన లోన్ ను ఉన్నతి పథకం ద్వారా ఇప్పిస్తామని తెలియజేశారు. ఈ కార్య క్రమాన్ని ఉద్దేశించి డీపీఎం -లైవ్ లి హుడ్స్ డేవిడ్ మాట్లాడుతూ ఎంపిక చేయబడిన రైతులందరూ త్వరగా డాక్యుమెంట్లు ప్రాసెస్ పూర్తి చేసి ఏ.పి.ఎం లకు అందిచాలని, అందించిన వారికి లోన్ శాంక్షన్ కొరకు ప్రాజెక్టు డైరెక్టర్ కి సమర్పించడం జరుగుతుందని తెలియజేసారు.

**ఈ యూనిట్ పొందుటకు కావాల్సిన అరతలు**

రైతుకు పొలం నకు సంబంధించి 1-బి కాపి, పట్టా దారు పాస్ బుక్ కలిగి వుండాలి. ఆధార్, బ్యాంక్ పాస్ బుక్ కలిగి వుండాలి. నీరు, భూ సార పరీక్ష కేంద్రం నుండి ధృవీకరణ పత్రం కలిగి వుండాలి. నీటి సదుపాయం (బోరు మరియు కాలువలు) కలిగి వుండాలి. ఉద్యాన వన శాఖ చే ధృవీకరణ పత్రం కలిగి వుండాలి. ఈ అవగాన సదస్సు లో ఖేతి టీం వై, ప్రశాంత్, సి.హెచ్. గణేశ్, లైవ్ లి హుడ్స్ యూనిట్- ఏ.పి, యం లు జె. నారాయణ ఆనంద కుమారి, టి.ఆశాలత, జిల్లాలోని ఏ.పి.యం. లు ఎఫ్.పి.ఓ సిబ్బంది పాల్గొన్నారు.

# పిల్లల్లో బోధన సామర్థ్యాన్ని పెంచాలి

## జ్ఞాన జ్యోతి శిక్షణ శిబిరాలను సందర్శించిన డిఈఓ,ఏఎంవో





**కందుకూరు పెన్ పవర్ ఫిబ్రవరి 22:**
పిల్లల్లో బోధన సామర్థ్యాన్ని పెంచాలని డిఈఓ ఆర్ బాలాజీరావు సూచించారు. స్థానిక జిల్లా పరిషత్ బాలుర, బాలికల ఉన్నత పాఠశాల నందు అంగన్వాడీ కార్యకర్తలకు జరుగుతున్న జ్ఞాన జ్యోతి శిక్షణ శిబిరాలను జిల్లా విద్యాశాఖాధికారి ఆర్ బాలాజీరావు, జిల్లా సమగ్ర శిక్ష ఏఎంవో జి సుధీర్ బాబు శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పూర్వ ప్రాథమిక విద్య మూడు నుంచి ఐదు సంవత్సరాలు వయస్సు గల పిల్లలకు ఎంతో కీలకమైందని ఈ దశలోనే విద్యార్థుల శారీరక మానసిక భాష మేధస్సులలో అభివృద్ధి అధికంగా జరుగుతుందని కార్యకర్తలందరూ సరైన శిక్షణ పొంది చిన్నారుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని వారు సూచించారు. శిక్షణ ద్వారా తెలుసుకున్న అంశాలను దృష్టిలో ఉంచుకొని పిల్లల అభివృద్ధి పెరుగుదల ఆరోగ్యం అనే అంశాలతోపాటు బోధన సామర్థ్యాలు కూడా మెరుగుపరచాల్సిన ఆవశ్యకతను వివరించారు. అనంతరం ఈ శిక్షణలో కార్యకర్తల తయారుచేసిన అభ్యసన సామాగ్రి మేళాను ప్రత్యేకంగా వారు తిలకించారు. శిక్షణ ఏర్పాటు పట్ల వారు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ లు కె. సుబ్బారెడ్డి, బి. అజయ్ బాబు, ఐసిడిఎస్ సూపర్వైజర్లు షకీల, లక్ష్మీ, ప్రభావతి, రిసోర్స్ పర్సన్స్లు, అంగన్వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బెల్లంకొండ విద్యాసంస్థలో క్యాంపస్ ఇంటర్వ్యూలు



**పొదిలి, పెన్ పవర్ ఫిబ్రవరి 22**
పొదిలి మండలంలోని కంబాలపాడు గ్రామం వద్ద గల బెల్లంకొండ ఫార్మసీ కళాశాలలో ప్రముఖ సంస్థ దివిస్ ల్యాబ్స్ శనివారం నాడు క్యాంపస్ ఇంటర్వ్యూలు నిర్వహించింది ఈ సందర్భంగా ఇంటర్వ్యూలకు హాజరైన అభ్యర్థుల తో వ్రాత, ముఖాముఖి కార్యక్రమాలు నిర్వహించారు ఈ ఇంటర్వ్యూలో పొదిలి పరిసర ప్రాంతాల నుండి 100 మంది పైగా అభ్యర్థులు హాజరయ్యారు ఈ సందర్భంగా జరిగిన ఓరియంటేషన్ ప్రోగ్రాంలో పాల్గొన్న బెల్లంకొండ విద్యాసంస్థల సెక్రటరీ మరియు కరస్పాండెంట్ డాక్టర్ బెల్లంకొండ శ్రీనివాసరావు మాట్లాడుతూ ఉన్నత చదువులు చదివి న వారు ఇటువంటి అవకాశాలను సద్వినియోగపరుచుకోవాలన్నారు దివిస్ ల్యాబ్స్ వంటి ప్రముఖ సంస్థల్లో ఉద్యోగ అవకాశాలు పొందిన వారు భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు చేరుకోగలరని శ్రీనివాసరావు చెప్పారు ఈ కార్యక్రమంలో బెల్లంకొండ విద్యాసంస్థల చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ బెల్లంకొండ విజయలక్ష్మి, డైరెక్టర్ మద్దుల శ్రీనివాసులు, ప్రిన్సిపాల్ డాక్టర్ నారపు శెట్టి నాయుడు, బీఈడీ కళాశాల ప్రిన్సిపాల్ తోట శ్రీనివాసులు, ప్రొఫెసర్ మహారాజ్, అసిస్టెంట్ ప్రొఫెసర్ హమీద తోపాటు దివిస్ ల్యాబ్స్ ప్రతినిధులు కే హరికృష్ణ, కే తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

# యువతకు ఉపాధి కల్పనే లక్ష్యం




**పెన్ పవర్, కంభం ఫిబ్రవరి 22**
కంభం ప్రభుత్వ జూనియర్ కళాశాల స్కిల్ హబ్ లో శుక్రవారం నిర్వహించిన మెగా ఉద్యోగ మేళా జరిగింది . ఈ కార్యక్రమానికి గిద్దలూరు ఎమ్మెల్యే సోదరుడు ముత్తుముల కృష్ణ కిషోర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చదువుకున్న యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా ఎన్డీయే కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అందులో భాగంగానే ప్రభుత్వ సౌజన్యంతో నిర్వహిస్తున్న స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్లను యువత పూర్తిగా ఉపయోగించుకోని నైపుణ్యాలను పెంపొందించుకోవడం ద్వారా ఉత్తమ ఉద్యోగ అవకాశాలను పొందగలరని తెలిపారు. రాబోయే రోజుల్లో శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని యువతకు ఉపాధి కల్పనకు కృషి చేస్తామన్నారు. ఈ మెగా జాబ్ మేళాలో 229 మంది రిజిస్టర్ చేసుకోగా 131 మంది యువత ఉద్యోగ అవకాశాలను పొందారని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జే. రవితేజ మండల పార్టీ అధ్యక్షులు తోట శ్రీనివాసులు పార్లమెంట్ నాయకులు కేతం శ్రీను ఆయా కంపెనీల వారు విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గోన్నారు.

# విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు కూడా ఎంతో అవసరం

## ఏ.కే.యూ వి.సి, రిజిస్ట్రార్

35,36




**బ్యూరో పెన్ పవర్, ప్రకాశం ఫిబ్రవరి 22:**
నేటి కాలంలో విద్యార్థినీ విద్యార్థులకు చదువు తోబాటు క్రీడలు కూడా ఎంతో అవసరమని ఆంధ్ర కేసరి యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ డి.వి.ఆర్. మూర్తి అన్నారు.శనివారం స్థానిక ఆంధ్ర కేసరి యూనివర్శిటీ ప్రాంగణంలో నిర్వహించిన ఏ.కే.యూ అంతర కళాశాలల హ్యాండ్ బాల్ టోర్నమెంట్ పోటీల నిర్వహణ అనంతరం ఆంధ్ర కేసరి యూనివర్శిటీ తుది జట్టును ఆయన హృదయ పూర్వకంగా అభినందించారు. సమిష్టి కృషితో రాణించి, ఆటలో మంచి నైపుణ్యాన్ని ప్రదర్శించి ఆంధ్ర కేసరి యూనివర్శిటీకి మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకొని రావాలని వి.సి.ప్రొఫెసర్ మూర్తి ఆకాంక్షించారు. అంతకు ముందు ఏ.కే.యూ క్రీడా మైదానంలో ప్రారంభమైన హ్యాండ్ బాల్ టోర్నమెంట్ పోటీలను ఏ.కే.యూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ హరిబాబు ఆంధ్ర కేసరి యూనివర్శిటీ ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగం డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ ఐ. దేవీ వర ప్రసాద్ తో కలిసి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ హరిబాబుకు డాక్టర్ దేవీ వర ప్రసాద్, ఏ.కే.యూ హ్యాండ్ బాల్ జట్టు సెలెక్షన్ కమిటీ మెంబర్ గంటా. సాయి సురేష్ తదితరులు క్రీడాకారులను పరిచయం చేసారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ హరిబాబు మాట్లాడుతూ విద్యార్థులు క్రీడల యందు కూడా ఆసక్తిని కనపరచాలని సూచించారు. అత్యుత్తమ ప్రతిభను ప్రదర్శించిన క్రీడాకారులకు విద్య,ఉద్యోగ రంగాలలో మంచి అవకాశాలు ఉన్నాయని అన్నారు. ఏ.కే.యూ.ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగం డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ దేవీ వర ప్రసాద్ మాట్లాడుతూ క్రీడలు ప్రతి ఒక్కరి లోనూ మానసిక ఉల్లాసాన్ని, ఉత్సాహాన్ని పెంపొందిస్తాయని అన్నారు. ఉన్నత స్థాయి చదువుల కోసం కృషి చేస్తున్న విద్యార్థులకు స్పోర్ట్స్ కోటా కింద అడ్మిషన్లు లభిస్తాయని అన్నారు. క్రీడలు శారీరక ఆరోగ్యం విషయంలో ఎంతగానో ఉపయోగ పడతాయని, దేహ దారుఢ్యం కూడా పెంపొందుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో టి.ఆర్.ఆర్.డిగ్రీ కళాశాల పి.డి. కే.ఆర్.కరుణ కుమార్, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఆడపాల.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు. ఈ జట్టుకు ఎంపికైన క్రీడాకారులు ఈ నెల 28 వ తేదీ నుంచి మార్చి 4వ తేదీ వరకు తమిళనాడు రాష్ట్రం లోని పెరియార్ యూనివర్శిటీ, సేలం నందు జరిగే దక్షిణ భారత అంతర విశ్వ విద్యాలయాల హ్యాండ్ బాల్ టోర్నమెంట్ పోటీలలో పాల్గొంటారని ఆంధ్ర కేసరి యూనివర్శిటీ ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగం డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ ఐ.దేవీ వర ప్రసాద్ తెలిపారు.

# జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి

## -ప్రకాశం జిల్లా మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ కార్యనిర్వాహక సంచాలకులు కే ధనలక్ష్మి

**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు,పెన్ పవర్ ఫిబ్రవరి 22**



సీడాప్ ఆంధ్రప్రదేశ్ ద్వారా జాబ్ మేళా, శిక్షణా కార్యక్రమాల కొరకు సొసైటీ ఫర్ ఎంప్లాయ్ మెంట్ జనరేషన్ అండ్ ఎంటర్ప్రైజ్ డెవలప్మెంట్ ఇన్ ఆంధ్రప్రదేశ్ (సిడాప్) ద్వారా జాబ్ మేళాను నిర్వహిస్తున్నట్లు ప్రకాశం జిల్లా మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ కార్యనిర్వాహక సంచాలకులు కే ధనలక్ష్మి ఒక ప్రకటన లో తెలిపారు. ఫిబ్రవరి 28వ తేదీన మార్చి నెలలోని 4, 14, 18, 28వ తేదీలలో రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో జాబ్ మేళాలు నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. షెడ్యూల్ (జాబ్ కాలెండర్) విడుదల చేయడమైనదని కావున జిల్లాలోని మైనారిటీ వర్గాలకు చెందిన యువత కూడా ఈ జాబ్ మేళాలో పాల్గొని ఉద్యోగావకాశములను పొందవలసినదిగా కోరారు. కోరారు. మైనారిటీ వర్గాలైన ముస్లిం, క్రైస్తవ, సిఖ్, బౌద్ధ, జైన యువత తగిన అర్హతను బట్టి అను వెబ్ సైటు నందు యూత్ రిజిస్ట్రేషన్ కాలమ్ నందు క్లిక్ చేసి, కోర్సు వివరాలు క్లిక్ చేయగా, వివిధ రంగాలకు చెందిన శిక్షణా కార్యక్రమాల వివరాలు ఉంటాయని తెలిపారు. ఆయా ప్రదేశాలలో జరుగు శిక్షణా కార్యక్రమాలకు తప్పనిసరిగా హాజరు అయి సద్వినియోగం చేసుకోవాలని ఈ శిక్షణా కార్యక్రమాలకు సంబంధించిన ఇతర వివరములకు అను వెబ్ సైటు ను సంప్రదించవచ్చని, జాబ్ మేళాల గురించి సమాచారానికి జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి, ఒంగోలు, ప్రకాశం జిల్లా వారిని గాని లేదా జిల్లా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్. ఏ. పి. స్టేట్ మైనారిటీస్ ఫైనాన్స్ ప్రకాశంజిల్లా , సంతపేట 9849901157, 9951160149, 08592-2301692 ఫోన్ చేసి సంప్రదించాలని ఆమె తెలిపారు.

# గత వైభవపు ఆనవాళ్ళే దేశ చరిత్రకు మధింపురాళ్లు

## విశ్రాంత ఆంధ్రో పన్యాసాకులు సూరం నారాయణ రెడ్డి

**గిద్దలూరు పెన్ పవర్ ఫిబ్రవరి 22**
గత వైభవపు ఆనవాళ్లు దేశ చరిత్రకు మధింపురాళ్లు అని వాటిని పరిరక్షించుకోక పోతే చరిత్ర కాలగర్భంలో కలిసి పోతుందని విశ్రాంత ఆచార్యులు సూరం నారాయణ రెడ్డి పేర్కొన్నారు ప్రథమ స్వాతంత్ర్య సమరయోధులు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రముఖ యోగా టీచర్ బి యస్ నారాయణ రెడ్డి సహకారంతోగిద్దలూరు మండలంలోని కె యస్ పల్లె హైస్కూల్లో, పొదలకొండపల్లె హై స్కూల్ ల్లో ముళ్లపాడు గంజి వీర భద్రయ్య హై స్కూల్ ల్లో విశ్రాంత ఉద్యోగుల భవనము ల నందు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి 178 వ వర్ధంతి వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిధులుగా విశ్రాంత ఆచార్యులు యస్ నారాయణ రెడ్డి ముందుగా ఉయ్యాలవాడ నరసింహారెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు భారత దేశం పౌరుషవంతులకు పాఠశాల అని ఎందరో వీర కిషోర మూర్ధులు పుట్టిన ఈ గడ్డపై జన్మించిన విప్లవమూర్తి నరసింహారెడ్డి యని ఆగ్లేయులపై కత్తి దూషి వారి చేతిలోనే హత్తుడైనా చరిత్రలో దక్కవలసిన స్థానం దక్కలేదని నారాయణ రెడ్డి అభిప్రాయపడ్డారు తక్షణమే ఆయనను ప్రథమ స్వాతంత్ర్య సమరయోధుడుగా ప్రకటించాలని అనంతరం ఆయనకు భారతరత్న ఇచ్చి గౌరవించాలని అదే ఆయనకు ఇచ్చే ఘనమైన నివాళి అని నారాయణ రెడ్డి డిమాండ్ చేశారు, బి జె పి గిద్దలూరు పట్టణ అధ్యక్షులు అప్పిశెట్టి శేఖర్, బి జె పి జిల్లా ఉపాధ్యక్షులు భవనాసి వెంకట రామాంజనేయులు కమ్యూనిటీ హెల్త్ అధికారి అభిబ్ ఖాన్, బిజెపి మైనార్టీ జిల్లా అధ్యక్షుడు ఖాధర్ వలి,మంజురేఖ ప్రధానోపాధ్యాయులు, జనార్ధనరెడ్డి మహమ్మద్ రఫీ,పంట శివమల్లారెడ్డి,ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# పంటలకు గిట్టుబాటు ధర కోసం, స్వామినాథన్ కమిషన్ సిఫార్సులను అమలు చేయాలి

## సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగిన ప్రజాసంఘాల ధర్నాలో డిమాండ్



**కందుకూరు పెన్ పవర్ ఫిబ్రవరి 22:**
రైతు సంఘం, సిఐటియు, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో రైతు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలని చెప్పి కోరుతూ, రాష్ట్రవ్యాప్తంగా జరిగే ఆందోళనలో భాగంగా, శనివారం కందుకూరు సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా జరిగింది. ఈ ధర్నాలు సిఐటియు జిల్లా కార్యదర్శి జి వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు ఎస్ఎ గౌస్, జివిబి కుమార్, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి మాదాల రమణయ్య ప్రసంగించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు, జస్టిస్ స్వామినాథ న్ కమిషన్ సిఫార్సులను పక్కనపెట్టి, రైతులకు గిట్టుబాటు ధర కల్పించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నాయని అన్నారు. పెట్టుబడులు అధికమై, గిట్టుబాటు ధర రాక, అప్పుల పాలై ఆత్మహత్యలు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కందుకూరు నియోజకవర్గం లో ప్రధానంగా, వరి, పొగాకు, మిర్చి, శనగ పంటలు వేసారని, అధిక పెట్టుబడులతో, ఎంతో శ్రమకోర్చి రైతులు పండించినప్పటికీ, గిట్టుబాటు ధర కల్పించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా దివాలా తీసే పరిస్థితి ఏర్పడిందని అన్నారు. పొగాకు పంటకు క్వింటాకు సగటు ధర 35 వేల రూపాయలు ఇవ్వాలని, మిర్చి క్వింటాకు 25000 ఇవ్వాలని, వరి ధాన్యానికి క్వింటాకు 4500 ఇవ్వాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. అనంతరం సబ్ కలెక్టర్ తరు మణి. శ్రీ పూజకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో, సిఐటియు గుడ్లూరు ఉలవపాడు మండల కార్యదర్శి, కొట్టే వెంకయ్య, ఎస్డి గౌస్ బాషా, రైతు సంఘం గుడ్లూరు మండల అధ్యక్ష కార్యదర్శులు, దా మా కృష్ణయ్య, వర్ధినేని సిద్దయ్య, సిఐటియు నాయకులు, దాసరి రామమూర్తి, డి ఎం రాయుడు, చిమటా శ్రీనివాసులు, ఉప్పు వెంకటేశ్వర్లు, ఐద్వా నాయకులు ఎస్.కె మల్లిక, ఎం పద్మావతి, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు, పొట్లూరు రవి, మెడ బలిమి ప్రసాద్, కెవిపిఎస్ జిల్లా నాయకులు, మాధవ మూర్తి, నేలటూరి తిరుపాల్ తదితరులు పాల్గొన్నారు.



# మహిళ అనుమానాస్పద మృతి

**పెన్ పవర్ పామూరు, ఫిబ్రవరి22.**



మండలం లోని వగ్గంపల్లి గ్రామంలో శరీరం కాలిపోయి అనుమానాస్పద స్థితిలో మహిళ మృతి చెందిన ఘటన శనివారం చోటుచేసుకుంది. వగ్గంపల్లి గ్రామానికి చెందిన పూనూరు ప్రేమమ్మ (50) భర్త ప్రభయ్య సుమారు రెండు సంవత్సరాల క్రితం షుగర్ వ్యాధితో చనిపోయాడు. ప్రస్తుతం ఆమె తన కొడుకు పూనూరు జానీ, కోడలు సురేఖ వద్ద వుంటుంది. గత కొంత కాలంగా షుగర్ వ్యాధి మరియు అనారోగ్యంతో బాధపడుతుంది. ఇంటి వెనుక రేకుల షెడ్డు కింద రాత్రి మంచంలో పడుకుంది. ఉదయం లేచి చూసేసరికి శరీరం మొత్తం కాలిపోయి చనిపోయినట్లు కుటుంబసభ్యులు తెలిపారని సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం భీమా నాయక్ తెలిపారు. సంఘటన స్థలాన్ని చేరుకొని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ ఎం భీమా నాయక్ తెలిపారు.

# పదవ తరగతి పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి






**కందుకూరు పెన్ పవర్ ఫిబ్రవరి 22:**

పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు నిర్వహణ పకడ్బందీగా ఉండాలని ఏఎస్పీడి, నెల్లూరు జిల్లా పదవ తరగతి పబ్లిక్ పరీక్షల నిర్వహణ ప్రత్యేకాధికారి రవీంద్రనాథ్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయ సమావేశ మందిరంలో ప్రాంగణంలో కందుకూరు డివిజన్ పరిధిలోని ఏడు మండలాలలో గల ప్రధానో పాధ్యాయులకు, ఏపి మోడల్ స్కూల్, కేజిబివిల ప్రిన్సిపాల్స్ కు పదవ తరగతి పబ్లిక్ పరీక్షల నిర్వహణపై ఓరియంటేషన్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పదవ తరగతి పరీక్షల ప్రాముఖ్యతను వివరిస్తూ పకడ్బందీగా పరీక్షలు నిర్వహణ ఉండాలని సూచించారు. ఏ మాత్రమూ అలసత్వం వహించ వద్దని అధికారులకు సూచించారు. ఆర్జేడీ లింగేశ్వర రెడ్డి మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించాలని సూచించారు. జిల్లా విద్యాశాఖాధికారి బాలాజీరావు మాట్లాడుతూ పదో తరగతి పరీక్షలను ఎంతో జాగ్రత్తగా నిర్వహించాలని, అత్యంత అప్రమత్తంగా ఉండి ఎటువంటి పొరపాట్లు దొర్లకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిసిఈబి సెక్రటరీ రామ్ కుమార్, ఏఎంఓ సుదీర్ బాబు, కందుకూరు, ఆత్మకూరు ఉప విద్యాశాఖ అధికారులు నరసింహారావు, జానకిరామ్, 7 మండలాల ఎంఇఓలు, డివిజన్ లోని అన్ని ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఏకేయూ మూడో సెమిస్టర్ డిగ్రీ పరీక్షల ఫలితాలు విడుదల



**బ్యూరో పెన్ పవర్, ప్రకాశం ఫిబ్రవరి 22:**

ఆంధ్ర కేసరి విశ్వ విద్యాలయం పరిధిలో ఉన్న ఉమ్మడి ప్రకాశం జిల్లా లోని 88 డిగ్రీ కళాశాలల్లో చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులకు నవంబర్ - 2024లో నిర్వహించిన రెండో సెమిస్టర్ పరీక్షలకు సంబంధించిన ఫలితాలను ఏ.కే.యూ. వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ డి.వి.ఆర్. మూర్తి,రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బి. హరిబాబు తదితరులు శనివారం లాంఛనంగా విడుదల చేశారు. ఆయా కళాశాలల నుంచి మొత్తం 6807 మంది విద్యార్థులు నమోదు కాగా, 6019 మంది విద్యార్థులు మాత్రమే పరీక్షలకు హాజరయ్యారు. వీరిలో 2780 మంది విద్యార్థులు 46.19 శాతం మేరకు ఉత్తీర్ణత సాధించినట్లు వి.సి.ప్రొఫెసర్ మూర్తి విలేఖరులకు తెలిపారు.బి.ఏ హానర్స్ విభాగంలో మొత్తం 321 మందికి 141మంది, బి.కాం. కంప్యూటర్ అప్లికేషన్స్ విభాగంలో 2253 మందికి 1106 మంది, బి.కాం.జనరల్ విభాగంలో 79 మందికి 25 మంది, బి.వొకేషనల్ విభాగంలో 31 మందికి నలుగురు, బి.ఎస్సీ హనర్స్ విభాగంలో 2498 మందికి 1033 మంది, బి.బి.ఏ. విభాగంలో 66 మందికి 35 మంది, బి.సి.ఏ. విభాగంలో 771 మందికి 436 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు ఏ.కే.యూ అదనపు పరీక్షల నియంత్రణ అధికారిణి డాక్టర్ అంచుల భారతీ దేవి విలేఖర్లకు తెలిపారు. ఈ ఫలితాలను యూనివర్శిటీ రిజల్ట్స్ లింకు ద్వారా తెలుసుకోవచ్చునని ఆమె పేర్కొన్నారు. ఈ సందర్భంగా వి.సి.ప్రొఫెసర్ డి.వి.ఆర్.మూర్తి విలేఖరులతో మాట్లాడుతూ ప్రస్తుతం మూడో సెమిస్టర్ పరీక్షల ఫలితాలను విడుదల చేయడం జరిగిందని, భవిష్యత్ లో విద్యార్థులు ఇంకా మంచి ఫలితాలను సాధించాలని ఆయన ఆశాభావం వ్యక్తంచేశారు. ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులతో బాటు అత్యుత్తమ ప్రతిభను కనబరిచిన విద్యార్థినీ విద్యార్థులను వి.సి ప్రొఫెసర్ మూర్తి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ హరిబాబు తదితరులు అభినందించారు.ఈ కార్యక్రమంలో సి.ఈ.డాక్టర్ కే.వి.ఎన్.రాజు, ఏ.సి.ఈ. డాక్టర్ ఏ.భారతీ దేవి బాటు పరీక్షా విభాగం కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# రైతులు విశిష్ఠ గుర్తింపు సంఖ్యను నమోదు చేసుకోవాలి

**కొనకనమిట్ల పెన్ పవర్ ఫిబ్రవరి 22**

మండలంలోని వద్దిమడుగు, గార్లదిన్నె గ్రామాల పరిధిలో విశిష్ఠ గుర్తింపు సంఖ్య నమోదు ప్రక్రియను మండల వ్యవసాయ అధికారి ప్రసన్న రంగ లక్ష్మి తనిఖీ చేశారు.ముందుగా గ్రామ సభ నిర్వహించి రైతులకు అవగాహన కల్పించారు.అనంతరం ఆమె మాట్లాడుతూ... ఈ నెల 24 వ తేదీన పిఎం కిసాన్ 19 వ విడత నగదు విడుదల చేయడం జరుగుతుందని రైతులందరూ తప్పనిసరిగా రైతు సేవా కేంద్రం నందు ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని తెలిపారు.రైతులు తమకు భూమి కలిగిన గ్రామంలో ఆధార్ కార్డు,ఆధారు కి లింక్ అయిన ఫోన్ నంబర్, పట్టాదారు పాసు పుస్తకం తీసుకొని రైతు సేవా కేంద్రం నందు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి,విఏఎలు సలోమి,తనూజ మరియు రైతులు పాల్గొన్నారు.

# నాగార్జున పబ్లిక్ స్కూల్లో ఘనంగా వార్షికోత్సవ వేడుకలు





















**కందుకూరు పెన్ పవర్ ఫిబ్రవరి 22**

పట్టణంలోని నాగార్జున పబ్లిక్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో శనివారం 10వ తరగతి విద్యార్థులకు వీడ్కోలు చెబుతూ నిర్వహించిన వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా నాగార్జున పబ్లిక్ స్కూల్ డైరెక్టర్ షాలిని రెడ్డి మాట్లాడుతూ అద్భుత విజయాలు సాధించినందుకు గర్వపడుతున్నామని తెలిపారు. విజయంలో సహకరించిన ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలియజేశారు. గత సంవత్సరం 594 మార్కులతో అద్భుత ఫలితాలను సాధించిన వర్షిని కి 15,000 రూపాయలు, 587 మార్కులు సాధించిన అనన్య హక్కు 5,000 రూపాయలు నగదు బహుమతులు అందజేశారు. ఈ విద్యా సంవత్సరం నుండి రోబోటిక్ ల్యాబ్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కుందురు రమణారెడ్డి మాట్లాడుతూ కష్టపడి చదివి తల్లిదండ్రులకు పాఠశాలకు మంచి పేరు తీసుకొని రావాలని కోరారు. 594, 587 మార్కులు సాధించిన ఇద్దరికీ 10 వేల రూపాయల క్యాష్ అవార్డు రమణారెడ్డి అందజేశారు. డిప్యూటీ ఈవోస్ నరసింహారావు, జానకిరామ్ మాట్లాడుతూ గత సంవత్సరం సాధించిన ఫలితాలు కన్నా మంచి ఫలితాలు సాధించి కందుకూర్ డివిజన్ పేరు నిలబెట్టాలని కోరారు. పరీక్షల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. ఆరోగ్య నియమాలు పాటిస్తూ బాగా చదవాలని విద్యార్థులకు ఆల్ ది బెస్ట్ చెప్పారు. ఎంఈఓలు సుబ్బారెడ్డి, అజయ్ బాబు మాట్లాడుతూ కష్టంతోపాటు ఇష్టపడి చదవాలని విద్యార్థులకు సూచించారు. ఒక ప్రణాళిక ప్రకారం చదువుతూ ఆరోగ్య ని కాపాడుకుంటూ మంచి మార్కుల సాధించాలని కోరారు. శ్రీ ప్రతిభ విద్యాసంస్థల సీఈవో నల్లూరి జయప్రకాష్ నారాయణ మాట్లాడుతూ బాగా చదివి ఉజ్వల భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని సూచించారు. అనంతరం 10వ తరగతి విద్యార్థులకు స్వామి వివేకానంద పుస్తకాలను అందజేశారు. సిద్ధార్థ స్కూల్ కరస్పాండెంట్ గొర్రెపాటి రామారావు మాట్లాడుతూ నాగార్జున పబ్లిక్ స్కూల్ విద్యార్థులు మరెన్నో విజయాలను సాధించాలని దీవించారు. నక్షత్ర కళాశాల కరస్పాండెంట్ శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్య అనేది నేర్చుకోవడంతోపాటు నలుగురికి పంచితేనే దాని విలువ తెలుస్తుంది అన్నారు. జూనియర్ కళాశాలలో ఐఐటీలో కూడా నాగార్జున స్కూల్ విద్యార్థులు బాగా రాణిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమానికి ప్రధానోపాధ్యాయులు బాల బ్రహ్మం అధ్యక్షత వహించారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ అలరించాయి.ఈ కార్యక్రమంలో మర్రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే ఇంటూరి

**కందుకూరు పెన్ పవర్ ఫిబ్రవరి 22**

వైద్య ఖర్చులు భారమై ఆర్థిక సమస్యలతో బాధపడుతున్న అభాగ్యుల జీవితాల్లో ముఖ్యమంత్రి సహాయ నిధి వెలుగులు నింపుతున్నాయని కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు. కందుకూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శనివారం ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ అధికారం లోకి వచ్చిన నాటి నుండి పేద ప్రజలకు మేలు చేసే విధంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అడిగిన వెంటనే అపన్న హస్తం అందేలా చర్యలు తీసుకుంటున్నారని, ఆర్థిక స్తోమత లేని అనేక మందికి ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. మొత్తం 13 మంది కలిపి 899564/- రూపాయలను లబ్ధిదారులకు అందజేశారు. లబ్ధిదారులు మాట్లాడుతూ తమ అనారోగ్యానికి సంబంధించి ఇంత పెద్ద మొత్తంలో నిధులు మంజూరు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావుకి లబ్ధిదారులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కందుకూరు పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, కందుకూరు మండలం పార్టీ అధ్యక్షులు నార్నె రోశయ్య, పార్టీ నాయకులు చదలవాడ కొండయ్య, షేక్ రఫీ, నాదెళ్ల వెంకట రమణయ్య, మచ్చు శ్రీను ఇతర పార్టీ నేతలు పాల్గొన్నారు.













On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com

# ప్రజా సమస్యల పరిష్కార వేదికకు భారీ స్పందన







**చీరాల,పెన్ పవర్,ఫిబ్రవరి 22**

చీరాల నియోజకవర్గంలోని ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు తెలుగుదేశం పార్టీ ఏర్పాటు చేసిన ప్రజా దర్బార్‌కు అర్జీదారులు భారీగా హాజరయ్యారు. స్థానిక ఎమ్మెల్యే ఎం.ఎం. కొండయ్య ప్రజల నుంచి వినతిపత్రాలను స్వీకరించి, వారి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రత్యేకంగా పింఛన్ లు హౌసింగ్ నివాస స్థలాలు, రోడ్లు, డ్రైనేజీలు, అభివృద్ధి కార్యక్రమాలు వంటి సమస్యలపై వచ్చిన అర్జీలను స్వీకరించారు. ప్రజల సమస్యల పరిష్కారమే టిడిపి ప్రభుత్వ ధ్యేయం అని ఎమ్మెల్యే కొండయ్య పేర్కొన్నారు. స్వీకరించిన అన్ని అర్జీలను తొందరగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. ఈ ప్రజా దర్బార్‌కు ప్రజలు విపరీతంగా స్పందించి, అధిక సంఖ్యలో అర్జీలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు అధికారులు పాల్గొన్నారు.


## ప్రజలు వలస పోకుండా జీవనోపాధిని కల్పించాలి ఎండిఓ శ్రీనివాసరావు

**పెన్ పవర్ బ్యూరో బాపట్ల ఫిబ్రవరి 22:**

కర్లపాలెం మండలం పెద్ద గొల్ల పాలెం పరిధిలోని యారంవారిపాలెం హబిటేషన్ పరిధిలో ఉన్నటువంటి రెండు చోట్ల జరుగుతున్న కరువు పనులు పరిశీలించిన కర్లపాలెం ఎంపీడీవో శ్రీనివాసరావు. ఈ సందర్భంగా ఎంపీడీవో శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రస్తుతం పొలం పనులు లేకపోవడం వలన ఎంతోమంది కుటుంబంలో ఆర్థిక పరిస్థితులు నెలకొంటున్నాయని ఇలాంటి వారికి జీవనోపాధిని కల్పించాలని ఎంపీడీవో అద్దూరి శ్రీనివాసరావు ఎన్ ఆర్ జి ఎస్ సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. అలాంటి వారికి పని కల్పించే బాధ్యత మీపై ఉందని తెలియజేశారు. కరువు పనులు కల్పించి వారు వలస పోకుండా తగు చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో శ్రీనివాసరావు తెలిపారు.



## నారాయణస్వామి దేవస్థానంలో గజవాహనం, గ్రామోత్సవం.

**సి యస్ పురం, పెన్ పవర్, ఫిబ్రవరి 22**

సి యస్ పురం మండలం మిట్టపాలెం గ్రామంలో వెలసిన పవిత్ర పుణ్యక్షేత్రం శ్రీ నారాయణస్వామి దేవస్థానంలో శ్రీ నారాయణస్వామి వ్యవస్థాపక ధర్మకర్త కొమ్మినేని చిన్న ఆదినారాయణ, శ్రీ నారాయణ స్వామి కార్యనిర్వాహణాధికారి గిరిరాజు నరసింహ బాబు ఆధ్వర్యంలో వైభవంగా గజవాహన గ్రామోత్సవ కార్యక్రమం నిర్వహించారు శ్రీదేవి భూదేవి సమేత విష్ణుమూర్తి శ్రీ నారాయణ స్వామి వార్ల ఉత్సవమూర్తులను విద్యుత్ దీప కాంతుల నడుమ కనుల పండుగగా గజ వాహనంపై కోవిలంపాడు, మిట్టపాలెం గ్రామాలలోని పురవీధులలో బాగా భజంత్రీలు నడుమ బ్యాండు వైద్యులతో అంగరంగ వైభవంగా గ్రామోత్సవం నిర్వహించారు ఈ కార్యక్రమమునకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కనులారా దర్శించుకుని పురవీధుల్లో నీటితో స్వామివారికి వారు పోసి కాయ కర్పూరం నీరాజనాలర్పించి భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో శ్రీ నారాయణస్వామి దేవస్థానం వ్యవస్థాపక ధర్మకర్త కొమ్మినేని చిన్న ఆదినారాయణ,శ్రీ నారాయణస్వామి దేవస్థానం కార్యనిర్వహణాధికారి గిరిరాజు నరసింహ బాబు,కొమ్మినేని వెంకట్రావు,ముడియాల నారాయణ రెడ్డి, జీలకర్ర నారాయణ, శేషారెడ్డి, పోకల మాలాద్రి ఆలయ సిబ్బంది భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు మార్జిన్‌లు ఇవ్వని పెట్రోల్ బంక్ యాజమాన్యం

### డౌన్ నుంచి ఒకేసారి జాతీయ రహదారి పైకి వస్తున్న వాహనాలు

### పెట్రోల్ బంక్ యాజమాన్యాల నిర్లక్ష్యమా....?

### జాతీయ రహదారుల నిర్మాణదారుల నిర్లక్ష్యమా....?




**పెన్ పవర్, పామూరు, ఫిబ్రవరి22**

మండల పరిధిలోని నుచ్చుపొద గ్రామ సమీపాన జాతీయ రహదారి 167బి కి ఆనుకొని ఉన్న శ్రీ భాగ్య లక్ష్మీ పెట్రోల్ బంక్ కు వెళ్లే రోడ్డు మార్జిన్ తక్కువగా ఉండడం వలన తరచు ప్రమాదాలు జరుగుతున్నాయని ప్రజలు అంటున్నారు. ముఖ్యంగా జాతీయ రహదారిపై ప్రయాణించే వాహనాలు డీజిల్ పెట్రోల్ కొరకు వెళ్లే వాహనదారులు స్లో అవడంతో వెనుక నుంచి వచ్చే భారీ వాహనాలు డీ కొని ప్రమాదాలు జరుగుతున్నాయని ప్రజలు అంటున్నారు. పెట్రోల్ బంక్ లోతట్టు ప్రాంతం లో ఉండడం వలన పెట్రోల్ బంక్ నుండి తిరిగి వాహనాలు రోడ్డు ఎక్కే క్రమంలో జాతీయ రహదారిపై వేగంగా వెళ్లే వాహనాలు అదుపుతప్పి ప్రమాదాలకు నిలయంగా



మారుతున్నవి. పెట్రోల్ బంక్ నుంచి కొంత దూరం జాతీయ రహదారికి ఆనుకొని రోడ్డు మార్జిన్లు పెంచితే ద్విచక్ర వాహనదారుడు ప్రమాదాల బారిన పడకుండా ఉండే అవకాశాలు వున్నాయని వాహనదారులు అంటున్నారు. ఉన్న కొద్ది రోడ్డు మార్జిన్ కూడా చిల్ల చెట్లు ఉండడంతో వాహనదారులకు రొడీపై వస్తున్న వాహనాలు సరిగా కనిపించని పరిస్థితి నెలకొన్నది. ఇప్పటికైనా సంబంధిత పెట్రోల్ బంక్ నిర్వాహకులు స్పందించి ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని స్థానికులు, వాహనదారులు కోరుతున్నారు.

## ఏలూరు మున్సిపల్ కమిషనర్ భాను ప్రతాప్ పై చర్యలు తీసుకోండి

### ఆంధ్రప్రదేశ్ రజక సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర కార్యదర్శి చేజర్ల సతీష్



**పెన్ పవర్ బ్యూరో బాపట్ల ఫిబ్రవరి 22**

రజక జాతిని కించపరిచే విధంగా అనుచిత వ్యాఖ్యలు చేసిన బాపట్ల పూర్వ కమిషనర్ ప్రస్తుత ఏలూరు మున్సిపల్ కమిషనర్ భాను ప్రతాప్ పై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ రజక సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర కార్యదర్శి చేజర్ల సతీష్ డిమాండ్ చేశారు నిన్న ఏలూరు సచివాల సిబ్బందితో రివ్యూ మీటింగ్ లో వారి కింద స్థాయి సిబ్బందిని మందలించడం జరిగింది అతను ఉన్నత అధికారి కాబట్టి మందలించే అధికారం తనకు ఉన్నది అయితే మందలించే తరుణంలో రజకులు కించపరిచే విధంగా మాట్లాడాటం జరిగింది ఇది సమంజసం కాదని దీనిపై రాష్ట్ర వ్యాప్తంగా రజక సంఘాలన్నీ కూడా ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయని కమిషనర్ రజక జాతికి క్షమాపణ చెప్పాలని లేని తరుణంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కూడా సిద్ధమని చేజర్ల సతీష్ తెలిపారు.

## డాక్టర్ ఎన్.టి.ఆర్ ఆహార విజ్ఞాన శాస్త్ర సాంకేతిక కళాశాలలో శ్రీ వుయ్యాలవాడ నరసింహా రెడ్డి వర్ధంతి సందర్భంగా నివాళులు

**ఆచార్య ఎన్జీ రంగా విశ్వవిద్యాలయం, డాక్టర్ ఎన్.టి.ఆర్ ఆహార విజ్ఞాన శాస్త్ర సాంకేతిక కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఎం సర్దార్ బేగ్ గారి ఆధ్వర్యంలో ప్రముఖ స్వాతంత్ర్య పోరాట యోధుడు శ్రీ వుయ్యాలవాడ నరసింహా రెడ్డి వర్ధంతి సందర్భంగా నివాళులర్పించారు.**




**పెన్ పవర్ బ్యూరో బాపట్ల ఫిబ్రవరి 22:**

అసోసియేట్ డీన్ డాక్టర్ ఎం. సర్దార్ బేగ్ శ్రీ వుయ్యాలవాడ నరసింహా రెడ్డికి ఘనంగా నివాళులు అర్పిస్తూ, భారత స్వాతంత్ర్య పోరాటానికి ఆయన చేసిన విశేష కృషిని తెలియజేస్తూ. శ్రీ వుయ్యాలవాడ నరసింహా రెడ్డి భారతదేశ స్వాతంత్ర్యం కోసం తన జీవితాన్ని అంకితం చేసిన నిజమైన దేశభక్తుడు, అతని ధైర్యం, నిస్వార్థత మరియు దేశం పట్ల అచంచలమైన నిబద్ధత మాకు స్ఫూర్తినిస్తూనే ఉన్నాయి. ఆయన స్మృతికి నమస్కరిస్తున్నాము మరియు ఆయన మూర్తీభవించిన విలువలను నిలబెట్టడానికి మా నిబద్ధతను పునరుద్ఘాటిస్తున్నాము. భారత స్వాతంత్ర్యానికి బాటలు వేసిన శ్రీ వుయ్యాలవాడ నరసింహారెడ్డి వంటి స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను ఈ వేడుక ఘనంగా స్మరించుకుంది. డాక్టర్ ఈ గౌతమి అసిస్టెంట్ ప్రొఫెసర్ మరియు ఓ. ఎస్. ఎ నిర్వహించిన ఈ కార్యక్రమంలో డాక్టర్ సీహెచ్. సౌమేశ్వరరావు, అసిస్టెంట్ ప్రొఫెసర్, డాక్టర్ ఎస్. బ్లెస్సీ సాగర్, అసిస్టెంట్ ప్రొఫెసర్, విద్యార్థులు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## విలువలతో కూడిన రాజకీయాల చేశాము

### ప్రభుత్వాలు ఏదైనా ప్రజా సమస్యల మీద పోరాడుతాం – లక్ష్మణరావు

**పెన్ పవర్ చిలకలూరిపేట ఫిబ్రవరి 21:**

కృష్ణ – గుంటూరు జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలలో పిడిఎఫ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనను గెలిపించాలని అభ్యర్థి కెఎస్ లక్ష్మణరావు ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. పట్టణంలోని పెన్షనర్స్ భవనంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, తనను గెలిపిస్తే ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక అంగనవాడి ఆశా వర్కర్లు నిరుద్యోగుల సమస్యల చట్టసభలో వినిపించి వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానన్నారు. పిడిఎఫ్ ఎమ్మెల్సీలు గా తాము చట్టసభలో విలువలతో కూడిన రాజకీయం చేశామని 2007 నుండి ఇప్పటి వరకు ప్రభుత్వం ఏదైనా రాజీ పడకుండా ప్రజా సమస్యల మీద పోరాడమన్నారు. ప్రభుత్వం ఏదైనా నిర్మాణాత్మక ప్రతిపక్షంగా ఉంటామని ప్రజా సమస్యల పోరాటంలో ముందుంటామని విమర్శలకు తావు లేకుండా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని వివరించారు.



పెన్ పవర్
గుంటూరు । బాపట్ల । పల్నాడు



# అక్రమ రవాణా మరియు విక్రయాలపై ఉక్కుపాదం






**డిజిపి హరీష్ కుమార్ గుప్తా**
**గంజాయిని దగ్ధం చేసిన కార్యక్రమంలో పాల్గొన**
**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిజిపి హరీష్ కుమార్ గుప్తా**



**పెన్ పవర్ చిలకలూరిపేట ఫిబ్రవరి 21:**

ఎడ్లపాడు మండల పరిధిలోని జిందాల్ అర్బన్ మేనేజ్మెంట్ నందు శనివారం గంజాయిని దగ్ధం చేసిన కార్యక్రమంలో పాల్గొనిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిజిపి హరీష్ కుమార్ గుప్తా. ఈ సందర్భంగా డిజిపి మాట్లాడుతూ రాష్ట్రంలో గంజాయి అక్రమ రవాణా మరియు విక్రయాలపై ఉక్కుపాదం మోపుతున్నట్లు తెలిపిన డిజిపి హరీష్ కుమార్ గుప్తా తెలిపారు.కృష్ణా జిల్లాలోని నాలుగు సబ్ డివిజన్ ల పరిధిలో 183 కేసులలో పోలీసులు సీజ్ చేసిన 3,737 కిలోల గంజాయి, 4.22 కిలోల లిక్విడ్ గంజాయి దగ్ధం చేయడం జరిగింది.గంజాయి అక్రమ రవాణా నియంత్రణపై ప్రభుత్వం దృష్టి పెట్టినట్లు తెలిపారు.ఈగల్ ఆర్గనైజేషన్ ఏర్పాటు చేసి గంజాయి ముఠాలపై నిఘా పెట్టడం జరిగిందని తెలిపారు.గంజాయి రవాణా చేస్తున్న వారి మీద కేసులతో పాటు వారి ఆస్తులను సీజ్ చేస్తున్నట్లు తెలిపారు.మత్తు పదార్థాలకు యువత బానిస కాకుండా ఉండేందుకు రాష్ట్ర వ్యాప్తంగా కళాశాలలలో ప్రజలకు మరియు విద్యార్థులకు అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని తెలిపారు.రాష్ట్రంలో గంజాయి సాగు పూర్తిగా నియంత్రణలో ఉన్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ డిజిపి హరీష్ కుమార్ గుప్తా గతో పాటు ఈగల్ ఐ జి పి ఆకే. రవి కృష్ణ , ఏలూరు రేంజ్ ఐ.జి జీ.వి.జి అశోక్ కుమార్, ఈగల్ ఎస్పీ కె.నగేష్ కుమార్, కృష్ణా జిల్లా ఎస్పీ కె.గంగాధర్ రావు, పల్నాడు జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావు మరియు పోలీసు అధికారులు పాల్గొన్నారు.

# ప్రత్తిపాటి ఆదేశాలతో ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజాకు ఓటు వేయాలని విస్తృత ప్రచారం



**పెన్ పవర్ చిలకలూరిపేట ఫిబ్రవరి 21:**

చిలకలూరిపేట :స్నేహశీలి, మృదుస్వభావి, మనందరి వాడు అయినా ఆలపాటి రాజేంద్రప్రసాద్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని మాజీ మంత్రి స్థానిక శాసన సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ఇచ్చిన పిలుపు మేరకు . పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా కూటమి పార్టీల నాయకులు నేడు నాడు కూటమి పార్టీల నాయకులు, కృష్ణవేణి స్కూల్ క్యాంపస్ లు,మోడరన్ ,బ్రిలియంట్ ,విజ్ఞాన్ విహార్ తదితర ప్రైవేట్ పాఠశాలల్లో ఉపాధ్యాయులు వారి అనుబంధ వర్గాల వారినీ కలిసి, ఈనెల 27వ తేదీన జరిగే ఉమ్మడి కృష్ణ గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో తమ అమూల్యమైన ఓటును ఆలపాటి రాజేంద్రప్రసాద్ కు మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని కోరారు. ఆ సందర్భంగా కూటమి పార్టీల నేతలు మాట్లాడుతూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు శాసన మండలి లో కూడా మనకు బలం ఉండాలని,విద్యార్థి దశ నుంచే విద్యార్థుల సమస్యలపట్ల అవగాహన అనుభవం పోరాట తత్వం కలిగిన సీనియర్ రాజకీయ నాయకులు మాజీ సాంకేతిక శాఖ మంత్రి విద్యావేత్త విలువలతో కూడిన రాజకీయాలను, మన సంస్కృతి సాంప్రదాయాలు రైతంగా సమస్యల పట్ల పూర్తి అంకితభావం కలిగిన ఆలపాటి రాజేంద్రప్రసాద్ ను శాసన మండలికి పంపించేందుకు మనమందరం సన్నద్ధం కావాలని, తెలుగుదేశం, జనసేన, బిజెపి, బలపరిచిన కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ కు ఓటు వేసేందుకు పట్టభద్రులు సానుకూలంగా ఉన్నారని, గత ప్రభుత్వం రాజ్యాంగ ఉల్లంఘనకు పాల్పడిందని, న్యాయ వ్యవస్థల్ని కూడా తప్పుదారి పట్టించి, రాజ్యాంగం కల్పించిన హక్కులను కాల రాసిందని మండిపడ్డారు, న్యాయ వ్యవస్థలో కూడా అనేక మార్పులు రావలసిన అవసరం ఉందని ఇవన్నీ సాధ్యపడాలంటే విలువలతో కూడిన వ్యక్తులను మండలికి ఎంపికైనప్పుడే సాధ్యపడుతుందని నాయకులు అభిప్రాయం వ్యక్తం చేశారు. కాబట్టి విజ్ఞులైన పట్టబద్రులు న్యాయవాదులు డాక్టర్స్ఉపాధ్యాయులు,పారిశ్రామికవేత్తలు మంచి ఆలోచన చేసి సమాజ హితం కోరే సాంప్రదాయతర రాజకీయ నాయకులను ఓటు వేసి మద్దతు తెలియజేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నియోజవర్గ సమన్వయకర్త తోట రాజా రమేష్, బిజెపి నియోజకవర్గ ఇన్చార్జి,తాటి పర్తి జయరామిరెడ్డి,మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ నెల్లూరి సదాశివరావు. మక్కెనా నరసింహారావు, మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ ఎస్ ఎస్, సుభాని,పట్టణ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి మద్దు మాల రవి,గోగినేని నాగేశ్వరావు, తుబాటి శ్రీ హరి,జన సేన నాయకులు,మునిర్, భాషా, సుభాని,టీడీపి నాయకులు అరే మల్లి,శిరీష్, తదితరులు పాల్గొన్నారు

# భూగర్భ జలాల పెరుగుదలపై అధికారులతో సమావేశమైన జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి



**పెన్ పవర్ బ్యూరో బాపట్ల ఫిబ్రవరి 22**

భూగర్భ జలాల పెరుగుదలకు అంగన్వాడి కేంద్రాల వద్ద ఇంకుడు గుంతలు నిర్మించాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. భూగర్భ జలాల పెరుగుదలపై సంబంధిత శాఖల అధికారులతో శనివారం స్థానిక కలెక్టరేట్ ఛాంబర్ లో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. జలవనరులను సంరక్షించడానికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని కలెక్టర్ చెప్పారు. వర్షపునీటిని ఒడిసిపట్టేందుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. ప్రభుత్వ భవనాలపై కురిసే వర్షపు నీరు నేరుగా భూమిలోకి వెళ్లేలా ఇంకుడు గుంతలు నిర్మించాలన్నారు. ప్రజా ప్రయోజనం కొరకు ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను అధికారులు చేరుకోవాలన్నారు. స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడిచే ప్రతి అంగన్వాడి కేంద్రం వద్ద ఇంకుడు గుంతల నిర్మాణాలపై ఆయన ఆరా తీశారు. 261 ఇంకుడు గుంతలు నిర్మాణానికి ప్రభుత్వం లక్ష్యంగా ఇచ్చిందని, అందులో 112 పూర్తకాగ, 129 నిర్మాణంలో ఉన్నాయన్నారు. మిగిలిన 18 ఇంకుడు గుంతల నిర్మాణాలకు భూసేకరణ చేపడుతున్నామని కలెక్టర్ కు ఎస్ ఈ పంచాయతీరాజ్ వివరించారు. నిర్దేశిత లక్ష్యాలను యుద్ధ ప్రాతిపదికన ఈ నెలాఖరుకు పూర్తి చేయాలని పంచాయతీరాజ్ ఎస్. ఈ ని ఆయన ఆదేశించారు. అంగన్వాడి కేంద్రాల్లో 190 మరుగుదొడ్ల నిర్మాణాలకు ప్రభుత్వం లక్ష్యాలను ఇచ్చిందన్నారు. అందులో లక్ష్యాలను పూర్తి చేయడమైనదని గ్రామీణ నీటి సరఫరా అధికారులు జిల్లా కలెక్టర్ వివరించారు , అదేవిధంగా మంచినీటి సరఫరా లో ఇచ్చిన లక్ష్యాలను కూడా పూర్తి చేసామని ఆయన దృష్టికి తీసుకువచ్చారు. పెండింగ్ పనులు ఉంటే వాటిని ఈ నెలాఖరుకు పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. 73 అంగన్వాడీ కేంద్రాలలో విద్యుత్ కనెక్షన్లను ఇవ్వాలని ప్రభుత్వం ఆదేశించిందన్నారు. అందులో 46 కనెక్షన్లకు సర్వీస్ వైర్ ఏర్పాటు చేయగా, మిగిలిన 27 కనెక్షన్లను ఈనెలాఖరికి పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను ఈ నెలాఖరులోపు పూర్తి చేసి నివేదిక అందించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో స్త్రీ, శిశు సంక్షేమ శాఖ పిడి ఉమా, పంచాయతీరాజ్ ఇంచార్జి ఎస్ఈ జి రతన్ బాబు, ఆర్.డబ్ల్యూ.ఎస్ డీ.ఈ మాధవి, ఏపీ సీపీడీసీఎల్ డి.ఈ కోటేశ్వరరావు పాల్గొన్నారు.

# చనిపోయిన కోళ్లను విక్రయిస్తే దుకాణాలు సీజ్ చేస్తాం


**అపరిశుభ్ర వాతావరణంలో మాంసం విక్రయాలు వద్దు**
**మాంసం, చికెన్ దుకాణాలపై నిరంతర నిఘా**
**మున్సిపల్ కమిషనర్ పి శ్రీహరిబాబు**



**పెన్ పవర్ చిలకలూరిపేట ఫిబ్రవరి 22:**

చిలకలూరిపేట: అపరిశుభ్ర, చనిపోయిన కోళ్లను విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మున్సిపల్ కమిషనర్ పి శ్రీహరిబాబు హెచ్చరించారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రజారోగ్యం దృష్ట్యా చికెన్, మాంసం విక్రయదారులు నాణ్యమైన, శుభ్రమైన మాంస విక్రయాలు చేయాలని సూచించారు. చికెన్ విక్రయాలు చేసే క్రమంలో బయట ఉంచకుండా గ్లాసు ఏర్పాటు చేసుకొని ఈగలు వాలకుండా చూడాలన్నారు. పట్టణంలోని కొన్ని చికెన్ దుకాణాల్లో చనిపోయిన కోళ్లను విక్రయిస్తున్నట్లు ఇప్పటికే ఫిర్యాదులు అందాయని వెల్లడించారు. చనిపోయిన కోళ్లను కోసి రోజుల పాటు డీప్ఫ్రీజర్లో భద్రపరిచి కుళ్లిన చికెన్ విక్రయిస్తున్నట్లు సమాచారం అందిందని, వీటిపై నిఘా ఏర్పాటు చేసి స్పెషల్ డ్రైవ్ నిర్వహించేలా సిబ్బందికి ఆదేశాలు కూడా జారీ చేస్తామని పేర్కొన్నారు. అటువంటి దుకాణాలను సీజ్ చేస్తామని హెచ్చరించారు. రోడ్లపై జంతువధలు చేస్తున్నారని, అటువంటి వారిపై కూడా చర్యలు తీసుకుంటామన్నారు. నాణ్యతతో కూడిన మాంసం విక్రయించి ప్రజల ఆరోగ్యాలను కాపాడాలని సూచించారు.

# బాపట్ల పలు వార్డుల్లో సందర్శించిన కమిషనర్





**పెన్ పవర్ బ్యూరో బాపట్ల ఫిబ్రవరి 22:**

బాపట్ల పురపాలక సంఘ పరిధిలోని వార్డుల నందు ఈ రోజు ఉదయం నుండి మునిసిపల్ కమిషనర్ శ్రీ.జి.రఘునాథరెడ్డి పర్యటించారు.ఆర్ట్స్ కాలేజీ మరియు చీలు రోడ్డు వద్ద పారిశుధ్య కార్మికులతో మాట్లాడుతూ ప్రతిరోజు వార్డుల నందు నిర్వహించే పారిశుద్ధ్యం విషయమై వారికి కొన్ని సూచనలు చేశారు. పారిశుద్ధ్యం విషయంలో అలసత్వం వహించవద్దని కార్మికులకు సూచించారు. శానిటరీ ఇన్స్పెక్టర్లతో మాట్లాడుతూ దోమల నివారణకు ప్రతిరోజు ఫాగింగ్ తప్పనిసరిగా చేయాలన్నారు. ప్రతిరోజు కూడా ప్రజలు పారిశుద్ధ కార్మికులకు అందించే చెత్తను తడి చెత్త పొడి చెత్త మరియు హానికర వ్యర్థాలుగా వేరు చేసేలా వారికి అవగాహన కల్పించాలన్నారు.రోడ్లు మార్జిన్ ల నందు ఎక్కడ కూడా చెత్త నిల్వలు లేకుండా చూడాలన్నారు.జి.బి.సి రోడ్డు నందు నీటి పైపులైను లీకేజీని గుర్తించి సత్వరమే దాన్ని బాగు చేయాలని ఇంజనీరింగ్ సిబ్బందిని ఆదేశించారు. అనంతరం మున్నం వారి పాలెం నందు నీటి సరఫరా విషయమై నేరుగా గృహాల వద్దకు వెళ్లి యజమానులతో మాట్లాడారు.ప్రతిరోజు నీటి సరఫరా సక్రమంగా జరుగుతుందో లేదో, ఇబ్బందులు ఉన్నవో వారినే వివరాలు అడిగి తెలుసుకున్నారు. దిగువ ప్రాంతాలకు ప్రతిరోజు ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా తప్పకుండా చేయాల్సిందేనని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. నీటి సరఫరా విషయంలో అలసత్వం వహిస్తే సహించేది లేదన్నారు. వారి వెంట పురపాలక సంఘ సిబ్బంది, సచివాలయ సిబ్బంది ఉన్నారు.